ఘనంగా 'గీతా' వార్షికోత్సవ వేడుకలు

తెల్లవారుజామున భక్తుల నగర సంకీర్తన

రామాయంపేట, మార్చి 25, ప్రభాతవార్త :

రామాయంపేట పట్టణంలో మంగళవారం నాడు శ్రీమద్ భగవద్గీత సేవా సమితి ఆధ్వర్యంలో గీతా భక్తుల నగర సంకీర్తన అంగరంగ వైభవంగా జరిగింది. పట్టణంలో భగవద్గీత సేవా సమితి మూడు దశాబ్దాల వార్షికోత్సవాలు అట్టహాసంగా జరిగాయి. తెల్లవారుజామున పెద్ద సంఖ్యలో భక్తులు రామాయంపేట పట్టణ పురవీధుల్లో నగర సంకీర్తన నిర్వహించారు. భగవద్గీత సేవా సమితి కార్యాలయానికి గీత భక్తులు చేరుకొని రోజు అంతా ఉత్సవ వేడుకల్లో పాల్గొని అన్నదాన కార్యక్రమం చేపట్టారు. భగవద్గీత సేవా సమితి గౌరవ అధ్యక్షుడు దోర్భల కుమార శర్మను నిర్వాహకులు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో సేవా సమితి అధ్యక్ష, కార్యదర్శులు కూర అంజయ్య, బాగిర్తిపల్లి చంద్రమౌళి, కైరంకొండ పెంటయ్య, పి. చంద్రకళ, అనంతలక్ష్మి, స్వరూప, సుజాత, పల్లెర్ల లక్ష్మి, విజయలక్ష్మి, భూలక్ష్మి, తోట విఠల్, పల్లెర్ల రామలింగం, ముత్యాలు, నక్క నరేందర్‌లు ఉన్నారు.

ఇంటి పన్నులు సక్రమంగా వసూలు చేయాలి

చిన్నశంకరంపేట, మార్చి 25,ప్రభాతవార్త: ఇంటి పన్నులను సక్రమంగా వసూలు చేయాలని డీపీవో యాదయ్య అన్నారు.మంగళవారం చిన్నశంకరంపేట, రుద్రారం, చందంపేట పంచాయతీ కార్యాలయాన్ని తనిఖీచేసి రికార్డులను పరిశీలించారు. ఆయన మాట్లాడుతూ వేసవి కాలంలో నీటి సమస్య తలెత్తకుండా చూడాలని,ప్రజలకు తాగు నీటి ఎద్దడి తలెత్తకుండా చర్యలు తీసుకోవాలన్నారు. నర్సరీలను పరిశీలించారు. మొక్కలు ఎండిపోకుండా జాగ్రత్త వహించాలన్నారు. విధుల్లో నిర్లక్ష్యం వహించోద్దన్నారు. కార్యక్రమంలో ఈవో ప్రదీప్, పంచాయతీ కార్యదర్శి పద్మ ఉన్నారు.

రుద్రారం పంచాయతీ కార్యాలయంలో రికార్డులను తనికి చేస్తున్న డీపీవో

అవగాహన సదస్సులో మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్ మనుచౌదరి

పట్టుదల, స్పష్టమైన లక్ష్యం, ప్రణాళికతో కృషిచేస్తే

సివిల్ సర్వీసెస్ పరీక్షలు పాస్ కావచ్చు

సిద్దిపేట జిల్లా కలెక్టర్ మను చౌదరి

సిద్దిపేట, ప్రభాతవార్త ప్రతినిధి:

పట్టుదల, స్పష్టమైన లక్ష్యం, నిర్దిష్టమైన ప్రణాళికతో కృషి చేస్తే సివిల్ సర్వీసెస్ పరీక్షలు సులభంగా పాస్ కావచ్చునని జిల్లా కలెక్టర్ మిక్కిలినేని మనుచౌదరి అన్నారు. జిల్లా కేంద్రంలోని ప్రభత్వ డిగ్రీ కళాశాలలో తెలంగాణ స్కిల్ అండ్ నాలెడ్జ్ సెంటర్, కెరీర్ అండ్ గైడెన్స్ సెల్ ఆధ్వర్యంలో సివిల్ సర్వీసెస్‌పై మంగళవారం ఏర్పాటు చేసిన అవగాహన సదస్సులో ఆయన పాల్గొని మాట్లాడారు. సివిల్ సర్వీస్ ప్రిలిమినరీ పరీక్ష,మెయిన్స్ పరీక్షలలో ఉండే పేపర్లు మార్కుల విధానం, ఇంటర్వ్యూకు ఎలా సిద్ధం అవ్వాలి రిఫరెన్స్ పుస్తకాలుగా ఏమీ ఉపయోగపడుతాయో, నోట్స్ తయారు చేసుకునే విధానంపై వివరించారు. డిగ్రీ తర్వాత విద్యార్థులకు ఎలాంటి కెరీర్ ఎంచుకోవాలో కొంత గందరగోళంగా ఉంటుందని ఇప్పుడే స్పష్టమైన ఆలోచనతో కెరీర్ ప్లాన్ చేసుకోవాలన్నారు.ప్రతి రోజు వార్త పత్రికలను చదువాలన్నారు. సోషల్ మీడియాకు దూరంగా ఉండాలని తప్పులులేకుండా అక్షరాలను స్పష్టంగా రాయడం ప్రాక్టీస్ చేయాలన్నారు. డిగ్రీ కాలేజీ విద్యార్థులకు సివిల్ సర్వీస్ ప్రిపేర్ అవడానికి అవసరమైన పుస్తకాలను అందిస్తానని తెలిపారు. అనంతరం జిల్లా కలెక్టర్‌ను శాలువాతో ఘనంగా సత్కారించారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ సునీత, వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ అయోధ్యరెడ్డి, డాక్టర్ ఉమా మహేశ్వరి, ఆధ్యాపకులు డాక్టర్ గోపాలసుదర్శనం, డాక్టర్ మధుసూదన్, పరిపాలన అధికారి సులేమాన్, పిట్ల దాసు,లీలావతి, మహేష్ పాల్గొన్నారు.

శాంతియుతంగా పండుగలు జరుపుకోవాలి

ఎసిపి మధు

మాట్లాడుతున్న ఎసిపి మధు

సిద్దిపేట అర్బన్, మార్చి 25,ప్రభాతవార్త: రంజాన్, ఉగాది పర్వదినాలను ప్రతిఒక్కరూ శాంతియుంగా జరుపుకోవాలని ఎసిపి మధు అన్నారు. రంజాన్, ఉగాది పర్వదినాల సందర్భంగా జిల్లా కేంద్రంలోని ఎన్జీవో భవన్‌లో మంగళవారం శాంతి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సిద్దిపేట పరిసర ప్రాంతాల్లో ఉన్న హిందూ, ముస్లింలు శాంతికాముకులని పేర్కొన్నారు. సిద్దిపేట ఎన్నో రంగాలలో ఇతరులకు ఆదర్శంగా నిలుస్తుందన్నారు. సోషల్ మీడియాలో వచ్చే మంచిని స్వీకరించి చెడును తుంచివేయా లన్నారు. సోషల్ మీడియాలో మతాలను, కులాలను రెచ్చగొట్టేలా ఇతర మనోభావాలను దెబ్బతీసేలా ఎవరైనా పోస్టులు పెడితేచట్ట పరంగా చర్యలు తప్పవని హెచ్చరించారు. ప్రతి ఒక్కరూ అభివృద్ధి సంక్షేమానికి పాటుపడాలన్నారు. అన్ని మతాలను, కులాలను గౌరవించుకుంటూ సమాజంలో ముం దుకు సాగాలన్నారు. తప్పుచేసినవారిని చట్టం తప్పకుండా శిక్షిస్తుందన్నారు. ఎదైనా సంఘటన జరిగితే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలన్నారు. దేశం భిన్నత్వంలో ఏకత్వంగా ప్రణవిల్లుతుంద న్నారు. ప్రజాప్రతినిధులు, హిందూ,ముస్లిం పెద్దలు, అధికారులు తదితరులు మాట్లాడారు. కార్యక్రమంలో సీఐలు వాసుదేవరావు, ఉపేందర్, విద్యాసాగర్, కులపెద్దలు బైరి శంకర్, ఎం.డి.ఇమామ్(అత్తు), బాలరాజేశం, జనార్ధన్, బొమ్మల యాదగిరి, రాజారం, ఎజాజ్ అహ్మద్, మోహిజ్, కృష్ణ, జావిద్ పాల్గొన్నారు.

నవోదయకు వర్గల్ గ్రామ విద్యార్థిని ఎంపిక

వర్గల్, మార్చి 25 (ప్రభాతవార్త): మండల కేంద్రంలోని జవహర్ నవోదయ విద్యాలయలో 6వతరగతి ప్రవేశానికి వర్గల్ గ్రామానికి చెందిన కిష్టనోల్ల అక్షిత రామక్కపేట పాఠశాల నుండి అర్హత పరీక్షలో ఉత్తీర్ణత సాధించి నవోదయకు ఎంపిక అయ్యింది. ఈ సందర్భంగా నవోదయకు ఎంపికైన అక్షితను ప్రధానోపాధ్యాయుడు రాజు అభినందించారు.

మల్లన్నసాగర్ భూనిర్వాసితులను ఆదుకుంటాం

-గజ్వేల్‌పై హరీష్‌రావుది సవతితల్లి ప్రేమ

-జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తూంకుంట నర్సారెడ్డి

గజ్వేల్, మార్చి 25 (ప్రభాతవార్త):

మాజీ ముఖ్యమంత్రి నియోజకవర్గంలో ఎన్ని వేల కోట్ల అభివృద్ధి జరిగింది, రాష్ట్ర మంత్రిగా ఉన్న మీ సిద్దిపేట నియోజకవర్గంలో ఎన్ని వేలకోట్ల అభివృద్ధి జరిగిందో చెప్పాల్సిన అవసరంవుందని సిద్దిపేట జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తూంకుంట నర్సారెడ్డి ప్రశ్నించారు. మంగళవారం గజ్వేల్ పట్టణంలో స్థానిక విలేకరులతో మాట్లాడుతూ గజ్వేల్‌పై సిఎం రేవంత్‌రెడ్డి సవతి తల్లి ప్రేమ చూపుతున్నట్లు మాజీ మంత్రి హరీష్‌రావు ఆరోపించడం సిగ్గుచేటన్నారు. ముఖ్యమంత్రిగా తాను అందుబాటులో ఉండకపోయినా గజ్వేల్ ప్రజలకు 24 గంటలు హరీష్‌రావు అందుబాటులో ఉంటారని కెసిఆర్ చెప్తే హరీష్‌రావు ఏనాడు కూడా ఇక్కడి ప్రజలను పట్టించుకున్న పాపాన పోలేదన్నారు. సిద్దిపేటలో ఉన్న బస్టాండ్ కూల్చివేసి ఆరు నెలల్లో నూతన బస్టాండ్ నిర్మించుకున్నారని, గజ్వేల్‌లో బస్టాండ్ కూల్చివేసి తొమ్మిదేళ్ళు అయినా పూర్తికాలేదని, దీనికి హరీష్‌రావు కారణం కాదా అన్నారు. పదే పదే పాండవుల చెరువును అభివృద్ధి చేశామని చెప్తున్న హరీష్‌రావు మీ కోమటి చెరువు మాదిరిగా మా పాండవుల చెరువును ఎందుకు అభివృద్ధి చేయలేదన్నారు. సిద్దిపేటలో జరిగిన అభివృద్ధి కార్యక్రమాలు గజ్వేల్‌లో ఎందుకు జరగలేదన్నారు. గజ్వేల్‌లో 5వేల మందికి డబుల్ బెడ్‌రూం ఇళ్లు ఇప్పిస్తామని చెప్పి మోసంచేసింది మీరుకాదా అని సూటిగా ప్రశ్నించారు. గజ్వేల్‌లో డబుల్ బెడ్‌రూం ఇళ్ల లబ్ధిదారులకు చాటలో తవుడు పోసి కుక్కల కొట్లాట పెట్టినట్లు చేశారన్నారు. హరీష్‌రావు ఎవరు గజ్వేల్‌పై సవతితల్లి ప్రేమ చూపించారో మీరే ఆత్మ పరిశీలన చేసుకోవాలన్నారు. సిద్దిపేట మాదిరిగా గజ్వేల్‌లో అభివృద్ధి ఎందుకు చేయలేదని, మీకు చిత్తశుద్ధి ఉంటే సిద్దిపేటలా అభివృద్ధి చేసేవారన్నారు. మల్లన్నసాగర్ భూనిర్వాసితులను ఆదుకునేందుకు తమ ప్రభుత్వం చిత్తశుద్ధితో ఉందని, వారికి తగిన న్యాయం చేసేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందన్నారు. ప్రభుత్వంపై లేనిపోని విమర్శలు చేసి అభివృద్ధికి అడ్డుపడవద్దని హెచ్చరించారు.

వైద్యులు సమయ పాలన పాటించాలి

ఆసుపత్రిని తనిఖీ చేసిన కలెక్టర్.. 10 మంది డాక్టర్‌లకు షోకాజ్ నోటీసులకు ఆదేశం..నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవు..

సంగారెడ్డి టౌన్, మార్చి 25, ప్రభాతవార్త:

వైద్యులు సమయ పాలన పాటించాలని, అనుమతులు లేకుండా విధులకు గైర్హాజయినా, నిర్లక్ష్యంగా నిర్వహించినా చర్యలు తప్పవని సంగారెడ్డి జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతి హెచ్చరించారు. సంగారెడ్డి పట్టణంలోని జిల్లా ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రిని మంగళవారం జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతి ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఆసుపత్రిలోని బయోమెట్రిక్ హాజరుకు కలెక్టర్ పరిశీలించారు. 10 మంది డాక్టర్లు క్యాజువల్ సెలవులు అధికంగా తీసుకున్నట్లు గుర్తించి 10 మంది డాక్టర్‌లకు షోకాజ్ నోటీసులు జారీ చేయాలని ఆసుపత్రి సూపరింటిండెంట్ అనుమతులు లేకుండా విధులకు గైర్హాజరవుతున్న వారిని డైరెక్టర్ ఆఫ్ మెడికల్ ఎడ్యూకేషన్ శాఖ కార్యాలయానికి సరెండర్ చేయాలని సూపరింటిడెంట్‌ను కలెక్టర్ ఆదేశాలు జారీచేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ ఆసుపత్రిలోని అన్ని వార్డులను కలియ తిరుగుతూ పరిశీలించారు. డాక్టర్లు, సిబ్బంది విధిగా సమయ పాలన పాటించాలని కలెక్టర్ సూచించారు. ఆసుపత్రికి చేరుకునే రోగుల పట్ల సిబ్బంది మర్యాదగా ప్రవర్తించాలని, అవసరమైన వసతులు కల్పించాలని పేర్కొన్నారు. సిఎస్ ఆర్ నిధులు ఉపయోగించి రోగుల సహాయకులకు ప్రత్యేక వసతి భవన నిర్మాణ పనులు వేగవంతంగా పూర్తి చేయాలని ఆదేశించారు. ఆసుపత్రిలో అందుతున్న సేవల గురించి రోగులను అడిగి తెలుసుకున్నారు. ఆసుపత్రిలోని ఫిజియోథెరపి కేంద్రాన్ని, దంత వైద్య విభాగాన్ని కలెక్టర్ పరిశీలించారు. ఫిజియోథెరపి కేంద్రంలో అవసరమైన పరికరాల ఏర్పాటుకు ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కారం అయ్యేలా చర్యలు తీసుకుంటామన్నారు. కార్యక్రమంలో జిల్లా ఆసుపత్రి సూపరింటిండెంట్ అనిల్‌కుమార్, వైద్యులు, సిబ్బంది పాల్గొన్నారు.

సంగారెడ్డిలో ప్రభుత్వ ఆసుపత్రిని పరిశీలిస్తున్న జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతి

జూకల్ శివారులో నిర్మించిన డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు

డబుల్.. గుబుల్..!

◆ నిర్మాణం పూర్తయినా కేటాయించని వైనం ◆ ఏళ్లుగా ఎదురు చూస్తున్న లబ్ధిదారులు ◆ అందని ద్రాక్షగా మిగిలిన డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లు

నారాయణ ఖేడ్, మార్చి 25 ప్రభాతవార్త: డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల అర్హుల్లో గుబుల్ మొదలైంది. దరఖాస్తు చేసుకున్న సుదీర్ఘకాలం అనంతరం నిరుపేదలను గుర్తించినప్పటికీ సర్కారు మారడంతో సమస్య మళ్ళీ మొదటికికి వచ్చిందని పలువురు లబ్ధిదారులు వాపోతున్నారు. అసలు డబుల్ బెడ్ రూమ్ ఇల్లు ఇస్తారా, లేదా అన్న సందేహం వారిలో వ్యక్తం అవుతోంది రెండు పడక గదులను గత బీఆర్ఎస్ ప్రభుత్వం నారాయణఖేడ్ మండల పరిధిలోని జూకల్ శివారులో సర్వే నంబర్ 28లో సుమారు 950 డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను నిర్మించినప్పటికీ, అవి పేదవారికి అందని ద్రాక్షగా మిగిగాయి. అర్హులందరూ దరఖాస్తు చేసుకున్నప్పటికీ వారికి ఇష్టం వచ్చిన వారికి డబుల్ బెడ్ రూమ్ ఇళ్లను కేటాయించారు. అప్పట్లో ఆ ప్రభుత్వం కూడు, గూడు లేని నిరుపేదల కోసం అప్పటి కొత్త ప్రభుత్వం డబుల్ బెడ్ రూమ్ ఇళ్లు ఇస్తామని ఎన్నికల్లో హామీ ఇచ్చినప్పటికీ, ఇప్పటివరకు ఒక్క పేదవారికి కూడా డబుల్ బెడ్ రూమ్ ఇళ్లు ఇచ్చిన దాఖలాలు లేవు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం రెండు పర్యాయాలు అధికారంలో ఉన్నప్పటికీ ఏ ఒక్క లబ్ధిదారుడికి కూడా ఇచ్చినటువంటి దాఖలాలు లేవు. ఇదిలా ఉంటే కొత్తగా కొలువుదీరిన కాంగ్రెస్ సర్కార్ ఇందిరమ్మ ఇళ్ల పథకం పేరిట ఎంపిక చేసినప్పటికీ, అవి సైతం ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్న చందంగా మారింది. గత ప్రభుత్వంలో ఎంపిక చేసిన లబ్ధిదారులు మాకు ఇల్లు వస్తుందా, రాదా అనే ఆశతో ఎదురు చూసి చూసి అలసిపోయారు. ఇదివరకే ఎంపిక చేసిన లబ్ధిదారులు తమ పరిస్థితి ఏంటో అనే ఆందోళనలో ఉన్నారు. దశాబ్దాలు గడిచినా తమ గోడు పట్టించుకునే నాధుడే కరువయ్యాడని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. డబుల్ బెడ్ రూమ్‌లు ఇప్పటికే శిథిలాస్థకు చేరుకోవడంతో ఎంపిక కాబడిన లబ్ధిదారులు లబోధిబోమని మొత్తుకుంటున్నారు. ఇప్పటికైనా కొత్త ప్రభుత్వం తమని గుర్తించి డబుల్ బెడ్ రూమ్ ఇళ్లను తమకు కేటాయించాలని పలువురు కోరుతున్నారు.

జాతీయ హ్యాండ్ బాల్ పోటీలకు యువకుడు ఎంపిక

బెజ్జంకి, మార్చి 25, ప్రభాతవార్త :

జాతీయస్థాయిలో అండర్-19 హ్యాండ్ బాల్ పోటీలకు మండల కేంద్రానికి చెందిన బోనగిరి అరవింద్ అనే యువకుడు ఎంపికైనట్లు జిల్లా హ్యాండ్ బాల్ కార్యదర్శి దామెరా మల్లేశం మంగళవారం తెలిపారు. బీహార్ రాష్ట్రంలోని జెహనబాద్‌లో ఈనెల 26 నుంచి 30 వరకు జరిగే జాతీయ స్థాయి పోటీల్లో అరవింద్ పాల్గొంటారని తెలిపారు. జనవరి 18 నుంచి 20వ తేదీలలో కరీంనగర్ జిల్లాలో అంబేద్కర్ స్టేడియంలో జరిగిన రాష్ట్రస్థాయిలో ఉత్తమ ప్రతిభ కనబర్చిన అరవిందన్ను స్టేట్ హ్యాండ్ బాల్ పరిశీలకుల కమిటీ మెంబర్ తుమ్మల కనకయ్య,సీనియర్ క్రీడాకారులు అభినందించారు.


రిలే నిరాహార దీక్షలో పాల్గొన్న అఖిలపక్షం నాయకులు

డంపింగ్ యార్డ్‌ను ఎత్తివేయాలి

అఖిల పక్షం నాయకుల డిమాండ్

నర్సాపూర్, మార్చి 25, ప్రభాతవార్త : నర్సాపూర్ అటవీ ప్రాంతంలోని నల్లవల్లి ప్యారానగర్ గ్రామాల శివారులో నిర్మిస్తున్న డంపింగ్ యార్డును ప్రభుత్వం వెంటనే ఎత్తివేయాలని అఖిలపక్షం నాయకులు డిమాండ్ చేశారు. నర్సాపూర్‌లో డంపింగ్ యార్డుకు వ్యతిరేకంగా అఖిలపక్షం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న రిలే నిరాహార దీక్షలో అఖిలపక్షం నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా అఖిల పక్షం నాయకులు, మాజీ కౌన్సిలర్ గోడ రాజేందర్ మాట్లాడుతూ నర్సాపూర్ పట్టణంలో గుమ్మడిదల లో గత కొన్ని రోజులుగా డంపింగ్‌యార్డ్‌కు వ్యతిరేకంగా రిలే నిరాహార దీక్షలు చేస్తున్న ప్రభుత్వం పట్టించుకోవడం లేదన్నారు. డంపింగ్ యార్డ్ ఎత్తివేసే వరకు మా ఈ పోరాటం ఆగదని తెలిపారు. ఈ మేరకు వెంటనే డంపింగ్ యార్డ్ ను ఎత్తివేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో అఖిలపక్షం నాయకులు మాజీ కౌన్సిల్ గోడ రాజేందర్ తో పాటు చిన్న శ్రీనివాస్ యాదవ్, విశ్రాంత ఉపాధ్యాయులు ధన్‌సింగ్,మిరియాల చంద్రశేఖర్ గుప్త,చౌటి బాలరాజ్ , వినోద్ చారి, అర్జున్‌రావు, డి. ఆంజనేయులు గౌడ్, బి కృష్ణగౌడ్, నవీన్ గుప్తా, విష్ణువర్ధన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఆలయ నిర్మాణానికి అనుమతి ఇవ్వాలి

చిన్నశంకరంపేట, మార్చి 25,ప్రభాతవార్త: మండల పరిధి శంకరాజ్ కొండాపూర్‌లోని అటవీ శిఖం భూమిలో రామాలయ మందిర నిర్మాణానికి ప్రభుత్వం అనుమతి ఇవ్వాలని బీజెపి మండల అధ్యక్షుడు పోగుల రాజు కోరారు. మంగళవారం మందిర నిర్మాణ అనుమతి కోసం రాజు, గ్రామస్తులు అటవీశాఖ అధికారులకు వినతి పత్రం అందించారు. వారు మాట్లాడుతూ 2015లో రామాలయ మందిర నిర్మాణ పనులు ప్రారంభించినప్పుడు అటవీ శాఖ అధికారులు అడ్డుకున్నారని, గ్రామస్తులతో కలిసి రస్తారోకో చేపడితే జిల్లా అటవీశాఖ ఉన్నత అధికారులు స్పందించి ఆలయ నిర్మాణానికి అనుమతులిస్తామని చెప్పారని తెలిపారు. ఇప్పుడు ఆలయ నిర్మాణ పనులను చేపడితే అటవీశాఖ అధికారులు అడ్డుకుంటున్నారని వారు అన్నారు. ఆలయ నిర్మాణాన్ని అడ్డుకుంటే పెద్దఎత్తున రాస్తారోకో చేపడుతామని హెచ్చరించారు. కార్యక్రమంలో శంకర్, శ్రీశైలం,కుమార్, సందీప్,శేఖర్, నర్సింలు, బాబు, గణేష్, మహేందర్, రవి, వెంకటేష్, పరశురాం, దాసు, సంతోష్,, నాగరాజు పాల్గొన్నారు.

మెదక్‌లో అటవీశాఖ అధికారులకు వినతి పత్రం అందిస్తున్న దృశ్యం

సమావేశంలో మాట్లాడుతున్న చాడ వెంకటరెడ్డి

పార్టీ నిర్మాణానికి కార్యకర్తలు సన్నద్ధం కావాలి

సిపిఐ జాతీయ కార్యవర్గ సభ్యులు, మాజీ ఎమ్మెల్యే చాడ వెంకటరెడ్డి

చేర్యాల, మార్చి 25, ప్రభాతవార్త : గ్రామ గ్రామాన కమ్యూనిస్టు పార్టీ నిర్మాణానికి కార్యకర్తలు సన్నద్ధం కావాలని సిపిఐ జాతీయ కార్యవర్గ సభ్యులు, మాజీఎమ్మెల్యే చాడ వెంకట్‌రెడ్డి అన్నారు. సిపిఐ వంద వసంతాల వార్షికోత్సవాల సందర్భంగా మంగళవారం చేర్యాల పట్టణంలోని గాంధీ చౌరస్తా నుండి అంగడిబజార్ వరకు పార్టీ శ్రేణులు భారీ ర్యాలీ నిర్వహించారు. అనంతరం షాదీఖానా ఫంక్షన్ హాల్‌లో జరిగిన బహిరంగ సభకు సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు అందె అశోక్ అధ్యక్షతన జరుగగా ముఖ్య అతిథిగా చాడ వెంకటరెడ్డి పాల్గొని మాట్లాడుతూ వంద సంవత్సరాల పోరాటాలు, త్యాగాలు చేసి గొప్ప చరిత్ర కలిగిన ఏకైక పార్టీ సిపిఐ పార్టేనని, నిరంతరం ప్రజల పక్షాన నిలబడి పోరాడేది ఒక్క ఎర్ర జెండా మాత్రమే నన్నారు. రానున్న రోజుల్లో ప్రజా సమస్యల పరిష్కారానికి పార్టీ శ్రేణులు బలమైన ఉద్యమ పోరాటాలు నిర్వహించాలని పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. కార్యక్రమంలో సిద్దిపేట జిల్లా కార్యదర్శి మంద పవన్,జనగామ జిల్లా కార్యదర్శి,మాజీ ఎమ్మెల్యే సిహెచ్ రాజారెడ్డి,రాష్ట్ర సమితి సభ్యులు గడిపే మల్లేశం,జిల్లా కార్యవర్గ సభ్యులు బట్టు దయానందరెడ్డి, అందె అశోక్,జాగిరి సత్యనారాయణ, ఎడల వనేష్, లక్ష్మణ్, కనుకుంట్ల శంకర్, జేరిపోతుల జనార్ధన్, ఈరి భూమయ్య, కుడాక్యాల బాల్ మోహన్, గూడ పద్మ, రామగళ్ళ నరేష్, పిల్లి రజిని, పొన్నబోయిన మమత,సత్యనారాయణ, పొన్నబోయిన మహేందర్,కత్తుల భాస్కర్,బంగారు ప్రేమ్ కుమార్,కేశిరెడ్డి బాల్‌రెడ్డి,కొమ్ముల భాస్కర్ తదితరులు ఉన్నారు.

ఆగిన పాఠశాల మరమ్మతు పనులు

-ఉపాధ్యాయిని ఇంట్లోనే విద్యార్థులకు విద్యాబోధన

ఉపాధ్యాయిని అరుణ ఇంట్లోనే విద్యను అందుకున్న విద్యార్థుల దృశ్యం

నాగల్‌గిద్ద, మార్చి 25, ప్రభాతవార్త: ప్రభుత్వ పాఠశాల భవనం మరమ్మతు పనులు మధ్యలోనే ఆగిపోవడంతో విద్యార్థులకు ఉపాధ్యాయిని అరుణ ఇంట్లోనే విద్యాబోధన చేయాల్సిన దయనయ దుస్థితి నెలకొంది. ఇందుకు సంబంధించి పూర్తి వివరాల్లోకి వెళితే...మండల పరిధిలోని లాస్గారి తండాలో ప్రాథమిక పాఠశాలలో మరమ్మత్తు పనుు ప్రారంభించి మధ్యలోనే ఆపేయడంతో విద్యార్థులు పాఠశాలలో చదువుకునే ఆస్కారం లేకుండా పోయింది. పాఠశాలలో విద్యార్థులు చదువుకునేందుకు అవకాశం లేకపోవడంతో ఉపాధ్యాయిని అరుణ తన ఇంట్లోనే పాఠశాలలో విద్యను ఆర్జిస్తున్న 15 మంది విద్యార్థులకు విద్యాబోధన చేయాల్సి వస్తోంది. ప్రభుత్వ పాఠశాల భవనం మరమ్మతుపనులు ఆర్థాంతరంగా ఆగిపోయినా, విద్యార్థులు భవనంలోకి వెళ్లి చదుకునే అస్కారం లేకున్నా సంబంధిత అధికారులు తమకేం పట్టనట్లుగా వ్యవహరించడం పట్ల తండా వాసులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. సంబంధిత అధికారులు స్పందించి పాఠశాల మరమ్మత్తు పనులు త్వరిత గతిన పూర్తి చేయాలని తండా వాసులు డిమాండ్ చేస్తున్నారు.

భర్త ఎదుటే మహిళపై ఇద్దరి ఆత్యాచారం

-ఘటన స్థలాన్ని పరశీలించిన ఎస్‌పి పరితోష్

కంది, మార్చి 25, ప్రభాతవార్త: ఆటోలో భర్తతో కలిసి వెళుతున్న భార్యపై ఇద్దరు వ్యక్తులు లైంగిక దాడికి పూనుకున్న సంఘటన సంగారెడ్డి జిల్లా కంది మండలంలో మంగళవార తెల్లవారుజామున చోటు చేసుకుంది. ఇందుకు సంబంధించి పూర్తి వివరాల్లోకి వెళితే.. మండలపరిధిలోని మామిడిపల్లి చౌరస్తా వద్ద భర్తతో కలిసి కంజర్ల గ్రామానికి ఆటోలో వెళుతున్న వివాహిత(35)పై ఇరువురు అత్యాచారాని యత్నించగా అడ్డుకోబోయిన భర్తపై దాడికి పాల్పడ్డారు. పోలీసులకు బాధితురాలు ఫిర్యాదు చేయడంతో ఘాతుకం వెలుగులోకి వచ్చింది. ఘటన స్థలాన్ని ఎస్‌పి పరితోష్ పంకజ్ సిబ్బందితో కలిసి పరిశీలించారు.

ఇసుక అక్రమంగా డంపులు చేస్తే కఠిన చర్యలు

మైనింగ్ అధికారి మధుకుమార్

రామాయంపేట మున్సిపాలిటీ, మార్చి 25, ప్రభాతవార్త :

ఇసుకను నిల్వ అక్రమంగా ఉంచి, డంపులు చేస్తే సహించేది లేదని, వారు ఎంతటివారైనా వారికి కఠిన చర్యలు తప్పవని జిల్లా మైనింగ్ శాఖ జువాలజిస్ట్ మధుకుమార్ అన్నారు. మంగళవారం నాడు రామాయంపేట పట్టణ పరిధిలో ఉన్నటువంటి ఇసుక డంపుల పై మెదక్ జిల్లా మైనింగ్ అధికారులు దాడి చేసి ఇసుక కుప్పలను సీజ్ చేశారు. ఈ సందర్భంగా మధుకుమార్ మాట్లాడుతూ రామాయంపేటలో విచ్చలవిడిగా ఇసుక అక్రమ అమ్మకాలు జరగుతున్నాయని ప్రజావాణిలో తమకు వచ్చిన ఫిర్యాదు మేరకు ఇసుక డంపులపై దాడి చేయగా నాలుగు డంపుల్లో మూడు డంపుల వద్ద అక్రమ ఇసుక లభించిందన్నారు. సీజ్ చేసిన ఇసుక డంపులను రామాయంపేట రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ గౌస్ మొయినొద్దిన్ పంచనామ చేసి, కేసు నమోదు చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మైనింగ్ ఆర్ఐ లక్ష్మీనారాయణతో పాటు పలువురు అధికారులు పాల్గొన్నారు.

రామాయంపేట పట్టణంలోని ఇసుక డంపులను సీజ్ చేస్తున్న అధికారులు

ఆశాలను అరెస్టు చేయడం అన్యాయం

సిఐటియు జిల్లా అధ్యక్షుడు మహేందర్‌రెడ్డి

వెల్దుర్తి, మార్చి 25 ప్రభాతవార్త: ఆశాలను అరెస్టు చేయడం అన్యాయమని సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు ఏ.మహేందర్‌రెడ్డి అన్నారు. ఛలో హైదరాబాద్ కార్యక్రమానికి వచ్చిన ఆశ వర్కర్‌లపై పోలీసులు దాడి చేయడం, అమానుషంగా అరెస్టు చేయడాని నిరసిస్తూ మంగళవారం వెల్దుర్తి మండలంలో ప్రధాన రహదారిపై సీఐటీయూ ఆధ్వర్యంలో పాదయాత్ర నిర్వహించారు. ఈ సందర్భంగా సీఐటీయూ జిల్లా అధ్యక్షులు ఏ. మహేందర్ రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఎన్నికలకు ముందు, తర్వాత ఇచ్చిన హామీ మేరకు ఆశాలకు రూ. 18000 ఫిక్స్‌డ్ వేతనం నిర్ణయించి అమలు చేయాలని, ఏఎన్ఎం ట్రైనింగ్ పూర్తయిన వారికి ప్రమోషన్ సౌకర్యం, ఇన్సూరెన్స్ సౌకర్యం, ఆదివారంతోపాటు పండుగలకు సెలవులు ఇవ్వాలని, రిటైర్మెంట్ బెనిఫిట్స్, పని భారం తగ్గింపు తదితర డిమాండ్ల పరిష్కారం కోసం ఛలో హైదరాబాద్ కార్యక్రమానికి వచ్చిన ఆశ వర్కర్లపై పోలీసులు దాడి చేయడం, అమానుషంగా అరెస్టు చేయడానికి సీఐటీయూ మెదక్ జిల్లా కమిటీ తీవ్రంగా ఖండిస్తుందన్నారు. వెంటనే ఆశ వర్కర్లకు చర్చలు జరిపి న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. పోలీసులతో ఉద్యమాన్ని ఆపాలనుకుంటే ఈ ఉద్యమం ఉధృతంగా ముందుకు వస

విడియో కాన్ఫరెన్స్‌ను వీక్షిస్తున్న అధికారులు రైతులు తదితరులు

పశుగ్రాస యాజమాన్యంపై అవగాహన

నర్సాపూర్, మార్చి 25, ప్రభాతవార్త : పట్టణంలోని రైతు వేదికలో మంగళవారం వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో రైతు నేస్తం వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. వీడియో కాన్ఫరెన్స్‌లో రాజేంద్రనగర్ వ్యవసాయ విశ్వవిద్యాలయం శాస్త్రవేత్త డాక్టర్ ఆర్‌టివి బాలాజీ నాయక్ పాల్గొని రైతులకు వేసవిలో పశుగ్రాస యాజమాన్యం ఏ విధంగా చేయాలో పశువులకు పశుగ్రాసం ఏవిధంగా పెట్టాలో ఆవగాహాన కల్పించారు. అనంతరం మోజర్ల ఉద్యానవన కళాశాల అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ జె శంకర్ స్వామి పండ్ల తోటలో పై విలువ, ఆధారిత ఉత్పత్తుల గురించి రైతులకు క్లుప్తంగా వివరించారు, ఇదిలా ఉండగా రాష్ట్ర మార్కెటింగ్ మేనేజర్ కృప శంకర్ నానో ఎరువుల ప్రయోజనాలు దిగుబడి పెంపు, నేల ఆరోగ్యంపై ప్రభావం తదితర అంశాలపై రైతులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో పలువురు రైతులు అడిగిన సందేహాలను వ్యవసాయ శాస్త్రవేత్తలు నివృత్తి చేశారు. ఈ కార్యక్రమంలోజిల్లా వ్యవసాయ అధికారి ఇన్సెంట్ వినయ్ కుమార్, మండల వ్యవసాయాధికారులు దీపక, రాజశేఖర్, వ్యవసాయ విస్తరణ అధికారులు చంద్ర వేణి, రవివర్మ, నిరోషా, తేజస్విని, దుర్గాప్రసాద్, రైతులు తదితరులు పాల్గొన్నారు.

సిద్దిపేటలో ఇఫ్తారు విందు

ఇఫ్తార్ విందులో పాల్గొన్న టిపిసిసి సభ్యులు దరిపల్లి చంద్రం

సిద్దిపేట అర్బన్, మార్చి 25,ప్రభాతవార్త : ముస్లింలు శాంతియత వాతావరణంలో రంజాన్ పర్వదినాన్ని జరుపుకోవాలని టిపిసిసి సభ్యులు బిఎన్ఆర్‌కేఎస్ రాష్ట్ర అధ్యక్షులు దరిపల్లి చంద్రం అన్నారు. సిద్దిపేటలోని పలు మసీదులతో పాటు డబుల్ బెడ్ రూంల వద్ద మంగళవారం దరిపల్లి చంద్రం ఆధ్వర్యంలో ముస్లిం సోదరులకు ఇఫ్తార్ విందు ఇచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ సర్కారు ముస్లింల సంక్షేమానికి కృతనిశ్చయంతో పని చేస్తుందన్నారు. మతసామరస్యానికి సిద్దిపేట ప్రతీక అన్నారు. కార్యక్రమంలో సిద్దిపేట పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు ఎం.డి.ఇమామ్(అత్తు), నాయకులు గయాజుద్దీన్, సోహెల్, సాహిల్‌నజ్జు, ఫయాజుద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

ఐకెపి సిఎల ముందస్తు అరెస్టు

వెలుగు సీఏలను ముందస్తు అరెస్టు చేసిన పోలీసులు

రామాయంపేట మున్సిపాలిటీ, మార్చి 25, ప్రభాతవార్త : సమస్యల పరిష్కారం కోసం ఛలో హైదరాబాద్ కార్యక్రమానికి వెళ్తున్న ఇందిరా క్రాంతి పథం(ఐకేపీ) వివోఏ(సీఏ)లను పోలీసులు ముందస్తు అరెస్టుచేశారు. రాష్ట్ర వ్యాప్తంగా వెలుగు ప్రాజెక్టులో విదులు నిర్వహిస్తున్న సీఏలు మంగళవారం ఛలో హైదరాబాద్ కార్యక్రమానికి పిలుపునిచ్చారు. ఈ నేపథ్యంలో మంగళవారం తెల్లవారుజాము నుండే సీఏలను పోలీసులు అరెస్టులు చేసి పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. విషయం తెలుసుకున్న సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షురాలు బాలమణి పోలీస్‌స్టేషన్‌కు వచ్చి సీఏలకు సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీలు నెరవేర్చకుండా సమస్యల కోసం పోరాటం చేస్తున్న వారిని అక్రమ అరెస్టులుచేయడం తీవ్రంగా ఖండిస్తున్నామని అన్నారు. ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీ మేరకు సీఏలకు ఉద్యోగ భద్రత కల్పించాలని, కనీస వేతనం అమలు చేయాలని ఆమె డిమాండ్ చేశారు. లేనిపక్షంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు.

చిన్నశంకరంపేటలో...

వివోఏలను అరెస్టు చేసిన దృశ్యం

చిన్నశంకరంపేట, మార్చి 25,ప్రభాతవార్త: సమస్యలను తీర్చాలనే డిమాండ్‌తో భాగ్యనగరంలోని కమిషనరేట్ ముట్టడికి వెళ్తున్న వివోఏలను మంగళవారం చిన్నశంకరంపేట పోలీసులు ముందస్తు అరెస్టు చేసి పోలీస్ స్టేషన్‌కు తరలించారు. వారు అరెస్టులను ఖండించారు. నాగరాజు, శంకర్,స్వప్న, సరిత, మాధవిలు ఉన్నారు.

గవ్వలపల్లి తై బజార్ వేలం

చిన్నశంకరంపేట, మార్చి 25,ప్రభాతవార్త: మండల పరిధిలోని గవ్వలపల్లిలో వారంతపు సంతలో తైబజార్ వసూలు చేసుకునేందుకు మంగళవారం డీఎల్పీవో సురేష్ బాబు, గ్రామ ప్రత్యేక అధికారి లక్ష్మీ ప్రవీణ్ ఆధ్వర్యంలో వేలం పాట నిర్వహించారు. గవ్వలపల్లి పంచాయతీ ఆగ్రహారం గ్రామానికి చెందిన డోకి బీరయ్య రూ.3లక్షల 48వేల రుపాయలకు వేలం పాట పాడి 2025-2026 తై బజారును దక్కించుకున్నారు. ఇంచార్జీ ఎంపీవో ప్రదీప్, పంచాయతీ కార్యదర్శి సుధాకర్, నాయకులు గంగా నరేందర్, యాదవరావులు ఉన్నారు.

పాఠశాలలో మౌలిక వసతుల కల్పకు కృషి

చిన్నశంకరంపేట, మార్చి 25,ప్రభాతవార్త: పాఠశాలలో మౌళిక వసతుల కల్పనకు కృషి చేస్తామని థాయ్‌లాండ్ సింజెంట సంస్థ సిబ్బంది తెలిపారు. మంగళవారం మండల పరిధి జంగారాయిలోని ప్రాథమికోన్నత పాఠశాలను థాయ్‌లాండ్ సింజెంట సంస్థ సిబ్బంది సందర్శించారు. విద్యార్థులతో మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. పాఠశాలలో కోతుల బెడద ఎక్కువ ఉన్నదని తెలుపడంతో సోలార్ ఫెన్సింగ్ ఏర్పాటు చేయిస్తామని వారు హామి ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు నాగ సుజాత, ఉపాధ్యాయులు సురేఖ, భాగ్య, లక్ష్మీ,స్వామి, సతీష్, నరేందర్ తదితరులున్నారు.

పంచముఖి ఆలయంలో వార్షికోత్సవ పూజలు

సదాశివపేట, మార్చి 25, ప్రభాతవార్త: పట్టణంలోని శ్రీ పంచముఖి ఆంజనేయస్వామి ఆలయంలో 3వ వార్షికోత్సవ ఉత్సవాలు నేత్రపర్వంగా కొనసాగుతున్నాయి. ఉత్సవాల్లో భాగంగా మంగళారం మహిళలు నిండు కలశాలతో ఊరేగింపుగా స్వామి వారిని స్మరిస్తూ ఆలయానికి చేరుకుని స్వామి వారికి కలశ పూజలు చేసి హోమాలు నిర్వహించారు. ఆలయానికి చేరుకున్న భక్తులకు అన్నదానం(ప్రసాద వితరణ) నిర్వహించారు. కార్యక్రమంలో ఆలయ కమిటి అధ్యక్షులు వెంకటపురం సత్యనారాయణ, గాండ్ల విశ్వనాథం, పంతులు సంగప్ప, ఉడత సురేష్, చంద్రసేన, హితేందర్, మల్లన్న, శ్రీకాంత్, నరేందర్‌రెడ్డి, నర్సింలు హనుమాన్, ఆంజనేయులు, గణేష్, వాళ్లకటి సురేష్, వీరేశం తదితరులు పాల్గొన్నారు.

ఇకపై అర్బన్ జిల్లాగా మేడ్చల్ మల్కాజ్‌గిరి

మేడ్చల్ జిల్లా ప్రతినిధి

శామీర్‌పేట, మార్చి 25, ప్రభాతవార్త: మేడ్చల్-మల్కాజ్‌గిరి జిల్లా పరిధిలో మిగిలిన 34 గ్రామపంచాయతీలు ఇక పట్టణప్రాంతంగా (మున్సిపాల్టీల్లోకి)మారబోతున్నాయి. రాష్ట్రప్రభుత్వం కొత్త మున్సిపాల్టీల ఏర్పాటుకు అసెంబ్లీలో తీర్మానం చేయటంతో ఇక మేడ్చల్‌జిల్లాలోని జిల్లాపరిషత్, మండలపరిషత్‌లు, గ్రామపంచాయతీ కార్యాలయాలు అంటూ లేకుండాపోనున్నట్లు చెప్పవచ్చు. జిల్లాలోని ఓఆర్ఆర్ శివారు గ్రామపంచాయతీలు (28) అన్నీ కూడా సమీపమున్సిపాల్టీలో గత ఏడాదిలోనే విలీనంజరిగిన సంగతితెలిసిందే.దీంతో కీసర,ఘట్‌కేసర్ మండలపరిషత్‌లు, ఆయామండలాల్లోని గ్రామపంచాయతీలు అన్నీకూడా సమీపమున్సిపాల్టీలో విలీనంచేస్తూ ప్రభుత్వం చర్యలుతీసుకున్న సంగతి తెలిసిందే. ఇక జిల్లాలో మిగిలిన 34గ్రామపంచాయతీలు కూడా జిల్లాకు మరో మూడు కొత్త మున్సిపాల్టీల ఏర్పాటుకు ప్రభుత్వం అసెంబ్లీలో తీర్మానం చేయటంతో కొత్తమున్సిపాల్టీల పరిధిలోకి మిగిలిన 34గ్రామపంచాయతీలు మున్సిపల్‌పరిధిలోకి వెళుతున్నాయి. మిగిలిన గ్రామపంచాయతీలు మున్సిపాల్టీల పరిధిలో ఉండనున్నందున జిల్లాలో మిగిలిన శామీర్‌పేట, మూడుచింతలపల్లి, మేడ్చల్ మండలపరిషత్‌లు కూడా కనుమరుగు కానున్నట్లు చెప్పవచ్చు. గత కొన్నినెలల కిందటనే ఇప్పటివరకు ఒక జిల్లాపరిషత్, 5మండలపరిషత్‌లు, 62గ్రామపంచాయతీలు కొనసాగినసంగతి తెలిసిందే.అయితే మేడ్చల్‌జిల్లాలో కొత్తగామూడుమున్సిపాల్టీలుశామీర్‌పేటమండలంలో అలియాబాద్ మున్సిపాల్టీగా,



మేడ్చల్-మల్కాజ్‌గిరి జిల్లా కలెక్టర్ కార్యాలయం భవనం, పట్టణజిల్లాగా ఏర్పడే అవకాశం ఉన్న వైనం

మూడుచింతలపల్లి మండలంలో మూడుచింతలపల్లి మున్సిపాల్టీగా, మేడ్చల్‌మండలంలో ఎల్లంపేట్ మున్సిపాల్టీగా చేయటానికి రాష్ట్రప్రభుత్వం అసెంబ్లీలో తీర్మానం చేయటంతో ఇక జిల్లా పూర్తి స్థాయిలో మేడ్చల్-మల్కాజ్‌గిరిజిల్లా పట్టణ ప్రాంతంగామిగలనుంది. రాష్ట్రవ్యాప్తంగా 79గ్రామపంచాయతీలతో వివిధజిల్లాల్లో కొత్త మున్సిపాల్టీల ఏర్పాటుకు అసెంబ్లీలో తీర్మానం చేయటంతో ఇక మేడ్చల్‌జిల్లా పట్టణప్రాంతంగా మారనున్నట్లుచెప్పవచ్చు.కొత్తజిల్లాలఏర్పాటునుంచి మేడ్చల్-మల్కాజ్‌గిరిజిల్లాకొంతభాగం గ్రామీణప్రాంతంగా,మరికొంత భాగం పట్టణప్రాంతంగా కొనసాగుతూ ఉన్నసంగతి తెలిసిందే. ఇకముందు మేడ్చల్-మల్కాజ్‌గిరి జిల్లా పట్టణప్రాంతం అర్బన్‌జిల్లాగామారనున్నట్లు స్పష్టం అవుతుంది.ఈవిషయం ఇలా ఉండగా నగరశివారులో ఉన్న జిల్లాపరిధిలోని 13మున్సిపాల్టీలుండగా వీటినికూడా రానున్న ఎన్నికలవరకు ఈమున్సిపాల్టీలను జిహెచ్ఎంసిలో విలీనంచేయవచ్చని తెలుస్తుంది. ఈవిషయంకూడా రాజకీయప్రతినిధుల నుంచి జిల్లాసంబంధిత అధికారుల ద్వారాకూడా జిల్లావ్యాప్తంగా జోరుగా ప్రచారం జరుగుతూంది. జిల్లాలోని గ్రామపంచాయతీలు అన్నీ మున్సిపాల్టీల పరిధిలోకి వెళుతున్నందున జిల్లాలో ఈవిషయం చర్చనీయాంశంగామారింది.రాజకీయంగాకూడా ఈ విషయం దుమారం లేపుతోంది. గ్రామాలు పూర్తిగా గ్రామీణప్రాంతాలుగా ఉన్నవాటిని మున్సిపాల్టీలను చేయనున్నందున చర్చలుకూడా విభిన్నంగా కొనసాగుతున్నాయి.

మత సామరస్యానికి ప్రతీక షాద్‌నగర్

-షాద్‌నగర్ ఎసిపి ఎన్‌సిహెచ్ రంగస్వామి

శాంతి సమావేశానికి హాజరైన ప్రజలు, నాయకులు

షాద్‌నగర్, మార్చి 25, ప్రభాతవార్త: సామరస్యానికి ప్రతీక షాద్‌నగర్ ప్రాంతమని, ఇక్కడ అందరు కలిసిమెలిసి పండగలను విశేషంగా జరుపుకోవడం సంతోషకరమని షాద్‌నగర్ డివిజన్ అసిస్టెంట్‌కమిషనర్ ఆఫ్ పోలీస్(ఏసిపి) ఎన్‌సిహెచ్ రంగస్వామి అన్నారు. మంగళవారం బుగ్గారెడ్డి గార్డెన్‌లో పోలీసుశాఖ ఆధ్వర్యంలో శాంతికమిటి సమావేశాన్ని పట్టణ ఇన్‌స్పెక్టర్ విజయ్‌కుమార్ ఆధ్వర్యంలో చేపట్టారు. ఈసమావేశానికి ముఖ్య అతిథిగా ఏసిపి ఎన్‌సిహెచ్ రంగస్వామి హాజరయ్యారు. అదేవిధంగా ఈసమావేశంలో మున్సిపల్ కమిషనర్ సునీత, ఆయా రాజకీయ పార్టీలకు చెందిన నాయకులు మార్కెట్‌కమిటీ వైస్‌చైర్మన్ మహ్మద్ అలీఖాన్‌బాబర్, బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు అందె బాబయ్య, సీనియర్ నాయకులు, న్యాయవాది చెంది మహేందర్‌రెడ్డి, కాంగ్రెస్ మైనార్టీనేత జమ్మద్‌ఖాన్, ముస్లిం మైనార్టీయువత అష్రఫ్, పసుపుల ప్రశాంత్, అసద్ ముక్తార్‌అలీ, ముబీన్‌గోరి, అబ్దుల్‌జామీ, మాజీ కౌన్సిలర్ సర్వర్ పాష, సీనియర్ జర్నలిస్టు మొయిజుద్దిన్, శకీర్, రబ్బాని, సయ్యద్ మసూద్‌అలీ, మన్సూర్, బీరప్ప, సురేష్, సాహెబ్, ఈన్యూస్ హర్షద్, పటేల్‌రోడ్డు యూసుఫ్, చోట అడ్డు, కాలేద్‌కాన్, ఇర్ఫాన్, భాస్కర్, మైదున్ మున్నా, రాజు, వీర్లపల్లి అన్వర్, గౌస్‌జానీ,డీలర్‌గౌస్,అసద్,వీర్లపల్లి మహబూబ్, సైఫ్, మోల్‌సాబ్, మహ్మద్ షకీర్, అలీ అజ్జు, డాక్టర్ ఇర్ఫాన్, ఎండి ఈసా, మహేందర్ తదితరులు పాల్గొన్నారు. ఈసందర్భంగా పలువురు వక్తలు రంజాన్, ఉగాది పర్వదినాల నిర్వహణపై అనేక సూచనలు,సలహాలు ఇచ్చారు. ఈసందర్భంగా ఏసిపి రంగస్వామి మాట్లాడుతూ ఈప్రాంతంలో హిందు-ముస్లింలు ఎంతో ఆప్యాయంగా ఉంటారని, స్నేహపూర్వక వాతావరణం నెలకొని ఉంటుందని అభినందించారు. పండగలసమయంలో ఇరువర్గాలనాయకులు ఒకరినొకరు గౌరవించుకుంటూ ఆయాకార్యక్రమాల్లో సంఘీభావంగా కలుసుకొని ఈప్రాంత గౌరవాన్ని మరింత ఇనుమడింప చేస్తారని, ఇది ఎంతోమంచి విషయమని ఏసిపి రంగస్వామి వివరించారు. రంజాన్, ఉగాది పండగల సందర్భంగా పోలీస్‌శాఖ తరుపున తమ సహాయసహకారాలు ప్రజలకు ఎల్లవేళలా ఉంటాయని అన్నారు. శాంతిభద్రతల పరిరక్షణకు ఇరువర్గాల పెద్దలు, ప్రముఖులు, ప్రజలు పోలీసు శాఖకు ఎంతో సహకరిస్తున్నారని పేర్కొన్నారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా తమవంతు సహకారం అందిస్తామని ఏసిపి రంగస్వామి తెలిపారు. ఈకార్యక్రమంలో స్థానిక సిఐ విజయ్‌కుమార్, డిటెక్టివ్‌ఇన్‌స్పెక్టర్, కొందుర్గు, చౌదరిగూడ, కేశంపేట మండలాలకుచెందిన పోలీసు శాఖ అధికారులు, సిబ్బంది హాజరయ్యారు.

ఆక్సిజన్ పార్కుకు మున్సిపాలిటీ తాళం

ఘట్‌కేసర్ రూరల్, మార్చి 25, ప్రభాతవార్త: పోచారం మున్సిపల్ పరిధిలోని సంస్కృతి టౌన్‌షిప్‌లో ఆక్సిజన్ పార్కుతో పాటు మున్సిపల్ వార్డు ఆఫీస్‌కు మున్సిపల్ అధికారులు మంగళవారం తాళాలువేశారు. సంస్కృతి టౌన్‌షిప్‌లో అసోసియేషన్ ఎన్నికల అనంతరం కాలనీవాసులు ఎన్నికల ఫలితాలతో రెండు వర్గాలుగా విడిపోవడంతో రోజుకొక వివాదం చోటుచేసుకుంటుంది. ఈకార్యక్రమంలో సొసైటీ అధ్యక్షుడిగా బి. హరిప్రసాద్‌రావు ఎన్నికకాగా మిగతాకార్యవర్గం,మరోవర్గంసభ్యులు ఎన్నికకావడం ఎన్నికలఫలితాలు రీకౌంటింగ్‌చేయడంతో అధ్యక్షుడి ఎన్నిక మరోవర్గం నాయకుడు భరత్ గెలుపొందినట్లు తేలడంతో ఇరువర్గాలమధ్యన పోరు తారాస్థాయికి చేరుకుంది. దీంతో కాలనీలో సమస్యలు పేరుకుపోయాయి. దీంతో ఓ వర్గంసభ్యులు కాలనీవాసులు కలిసి సమావేశం ఏర్పాటుచేసి అసోసియేషన్‌కు తిరిగి ఎన్నికలు నిర్వహించాలనే డిమాండ్ వెలుగులోకి వచ్చింది. ఈక్రమంలో ఓవర్గానికి వత్తాసుపలుకుతున్న మున్సిపల్ అధికారులు తమకు సంబంధించిన మున్సిపల్ కార్యాలయానికి,పార్కుకు తాళంవేసినట్లు తెలుస్తుంది. అసోసియేషన్ సభ్యుల మధ్యన గొడవలు ఎన్ని ఉన్నా ప్రజలు సంచరించే పార్కు గేటుకు తాళంవేసి ఎవరూవెళ్లకుండా అడ్డుపడటం, మున్సిపల్‌వార్డు కార్యాలయానికి తాళంవేయడం ఎంతవరకు సమజంసమని కాలనీవాసులు వాపోతున్నారు. ప్రజలకు సేవలు అందించాల్సిన మున్సిపల్ అధికారులు అది

ఆక్సిజన్ పార్కుకు తాళంవేసిన మున్సిపల్ అధికారులు

ప్రజలది కాదు స్వంత ఆస్తి అన్నట్లు పార్కుకు తాళం వేయడం ఏమిటని స్థానికులు ప్రశ్నిస్తున్నారు.

గీతం ఆర్కిటెక్చర్ విద్యార్థుల విద్యా అధ్యయన పర్యటన

పటాన్‌చెరు, మార్చి 25,ప్రభాతవార్త: గీతం స్కూల్ ఆఫ్ ఆర్కిటెక్చర్ మూడవ ఏడాది విద్యార్థులు రెండు వారాల పాటు ఉత్తర భారతదేశంలో విద్యా అధ్యయన పర్యటనను చేశారు హైదరాబాద్, విశాఖపట్నం ప్రాంగణాల ఆర్కిటెక్చర్ విద్యార్థులు తమ అధ్యాపకులతో కలిసి ఆగ్రా, జైపూర్, జైసల్మేర్, జోధ్‌పూర్, ఢిల్లీ వంటి చారిత్రాత్మక నగరాలను పర్యటించి, భారతదేశ గొప్ప నిర్మాణ వారసత్వాన్ని లోతుగా పరిశీలించారు. ఈ విషయాన్ని ఆర్కిటెక్చర్ స్కూల్ డైరెక్టర్ బందన్ కుమార్ మిశ్రా మంగళవారం విడుదల చేసిన ఒక ప్రకటనలో వెల్లడించారు. జాగ్రత్తగా రూపొందించిన ఈ పర్యటన విద్యార్థులకు మొఘల్ వైభవం నుంచి రాజపుత్ క్లిష్టత, సమకాలీన ఆవిష్కరణల వరకు విభిన్న శ్రేణి నిర్మాణ శైలులను అధ్యయనం చేయడానికి ఒక ప్రత్యేకమైన అవకాశాన్ని అందించింది.ఈ పర్యటనలో ముఖ్యమైన అంశం, జైపూర్ లోని అయోజన్ స్కూల్ ఆఫ్ ఆర్కిటెక్చర్ లో విద్యా మార్పిడి. అక్కడి విద్యార్థులతో ఆలో చనలను రేకెత్తించే చర్చలు, సహకార అభ్యాసంలో పాల్గొని, అంతర్‌సంస్థా గత జ్ఞాన భాగస్వామ్యాన్ని పెంపొందించుకున్నారు.ఆ తరువాత, జైసల్మేర్ లోని రాజకుమారి రత్నవతి బాలికల పాఠశాల సందర్శన అద్భుతమైన అనుభవాలలో ఒకటి. ఇది స్థిరమైన నిర్మాణ శైలికి స్ఫూర్తిదాయకమైన ఉదాహరణ. స్థానిక బాలికలను విద్య ద్వారా శక్తివంతం చేయడానికి రూపొందించబడిన ఈ సంస్థ, పర్యావరణ స్పృహతో కూడిన డిజైన్ పరివర్తన ప్రభావాన్ని చూపడమే గాక, సామాజిక మార్పును నడిపించడంలో వాస్తు శిల్పం పాత్రను విశదీకరిస్తోంది. తరగతి గది అభ్యాసానికి మించి, ఈ అధ్యయన పర్యటన విద్యార్థులకు సాంప్రదాయ, ఆధునిక నిర్మాణ పద్ధతులపై సమగ్ర దృక్పథాన్ని అందించింది. సమకాలీన అనువర్తనాలతో చారిత్మక అంతర్దృష్టులను అనుసంధా నించడం ద్వారా, ఈ ప్రయాణం వారి విద్యాకార్యకలాపాలను సుసంపన్నం చేసింది. సంస్కృతి, సమాజాలపై వాస్తుశిల్పం లోతైన ప్రభావంపట్ల వారిలో ఆలోచనలను రేకెత్తించింది. ఈ స్వీయ పరిశీలానుభవం గీతం స్కూల్ ఆఫ్ ఆర్కిటెక్చర్ యొక్క ఆచరణాత్మక అభ్యాసం, విశ్వశ్రేణి అవగాహనలపై దాని నిబద్ధతను చాటి చెబుతోంది. జ్ఞాన దృష్టితో భవిష్యత్తును రూపొందించే, ముందు చూపుతో యోచించే వాస్తుశిల్పులుగా మారడానికి విద్యార్థులను సిద్ధం చేస్తోంది.

ముగిసిన అకడమిక్ కౌన్సిల్ మీటింగ్

సంగారెడ్డి టౌన్, మార్చి 25, ప్రభాతవార్త: సంగారెడ్డి పట్టణంలోని తారా ప్రభుత్వ కళాశాలలో ప్రతి సంవత్సరం నిర్వహించే కళాశాల దైనందిన వ్యవహారాలు విజయవంతంగా కొనసాగించడానికి అవసరమైన కళాశాల 7వ అకాడమిక్ కౌన్సిల్ మీటింగ్ విజయవంతంగా ముగిసాయని కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కెవ్ఎస్ రత్న ప్రసాద్ తెలిపారు. అటానమస్ హోదా పొందిన తారా కళాశాలలో ప్రతి సంవత్సరం విద్యా విషయక సంబంధిత విషయాలు నిర్వహించడానికి విశ్వ విద్యాలయం నామినేటెడ్ వ్యక్తులతో పాటు ఆయా రంగాలకు చెందిన వ్యక్తులతో కూడిన అకాడమిక్ కౌన్సిల్ మీటింగ్ విజయవంతంగా ముగిసిందన్నారు. కార్యక్రమంలో ఉస్మానియా విశ్వవిద్యాయం కామర్స్ డీన్ ప్రొఫెసర్ కృష్ణ చైతన్య, సైన్స్ డీన్ ప్రొఫెసర్ కరుణాసాగర్, హైదరాబాద్ కేంద్రీయ విశ్వవిద్యాలయం ప్రొఫెసర్ దార్ల వెంకటేశ్వర్‌రావు, పారిశ్రామిక వేత్త డాక్టర్ సబితా, ఐఐటి హైద్రాబాద్‌కు చెందిన మెడికల్ ఆఫీసర్ డాక్టర్ అనిల్‌కుమార్, అకాడమిక్ కౌన్సిల్ సభ్యులు సెక్రటరీ డాక్టర్ సరోజినీ చక్రవర్తి, కళాశాల ఐక్యసి కో-ఆర్డినేటర్ డాక్టర్ మల్లిక,కళాశాల వైస్ ప్రిన్సిపాల్, ఆయా విభాగాల అధిపతులు అధ్యాపక బృంధం తదితరులు పాల్గొన్నారు.

పాఠశాలలో ఏక్ భారత్, శ్రేష్టభారత్

చిన్నశంకరంపేట, మార్చి 25, ప్రభాతవార్త:

వివిధ రాష్ట్రాలలోని సంస్కృతి సంప్రదాయాలు, ఆచార వ్యవహారాలు, ఆహార నియమాలు తదితర విషయాలు పరస్పరం తెలుసుకోవడానికి ఏక్ భారత్,శ్రేష్ట భారత్ కార్యక్రమం ఉపయోగపడుతుందని ప్రధానోపాధ్యాయులు భాస్కరరావు అన్నారు. మండల పరిధి శాలిపేట గ్రామంలోని ప్రాథమికోన్నత పాఠశాల లో మంగళవారం ఏక్ భారత్,శ్రేష్ట భారత్ కార్యక్రమంపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. విద్యార్థులకు హరియాన్వి భాష, హర్యానా రాష్ట్ర విశేషాలు,సాంస్కృతిక కార్యక్రమాలు, అక్కడి పండుగలు, దర్శనీయ స్థలాలు, తెలంగాణ ప్రాంతంలో ఆచార వ్యవహారాలు పండుగలు, సారు ప్యం తెలియచేస్తూ, పిల్లలకి హరియాన్వి భాష గురించి తెలియచేశారు. వారు మాట్లాడుతూ పోరుగు రాష్ట్రాలపై అవగాహన కల్పించాలన్న ఉద్దేశ్యంతో ఏక్ భారత్,శ్రేష్ట భారత్ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు వారు తెలిపారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు రామ్‌రెడ్డి, హరిత, భవాని, ప్రమోద్, స్రవంతి, నాగరాజు,రవి తదితరులు పాల్గొన్నారు.

మానవ అక్రమరవాణాపై అవగాహన

-ఎస్సై అబ్దుల్ గఫార్

అక్రమరవాణాపై అవగాహన కల్పిస్తున్న స్థానిక ఎస్సై అబ్దుల్ గఫార్

కోట్‌పల్లి, మార్చి 25, ప్రభాతవార్త: మానవ అక్రమరవాణా నివారించే అంశంపై డ్వాక్రా మహిళాసంఘ సభ్యులందరికీ అవగాహన ఎంతోముఖ్యమని స్థానికఎస్సై అబ్దుల్ గఫార్ అన్నారు. మంగళవారం కోట్‌పల్లి మండలకేంద్రంలోనిర్వహించిన డ్వాక్రా మహిళాసంఘ సభ్యులకు అవగాహన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ. మహిళలు, చిన్నపిల్లలను అక్రమరవాణాచేసి బొంబాయి, కలకత్తావంటి పట్టణాలలో పాటు ఇతరదేశాలకు విక్రయిస్తున్నారన్నారు. తద్వారా వారు దుర్భర జీవితం గడుపుతున్నారన్నారు. అతినిరుపేద, బలహీనవర్గాలకు చెందిన వారినిగుర్తించి వారిబలహీనతలను ఆసరాగా చేసుకొని అక్రమరవాణాకు పాల్పడుతున్నారన్నారు. ఈ అంశాలపై ప్రతి ఒక్క మహిళాసంఘ సభ్యురాలికి అవగాహన కల్పించి అప్రమత్తం చేయాలని రాష్ట్ర ప్రభుత్వం ఈ ప్రత్యేక సమావేశాలు ఐకెపి ఆధ్వర్యంలో ఏర్పాటు చేస్తుందన్నారు. ఏఐ వంటి టెక్నాలజీ ద్వారా మహిళల ఫోటోలను, వీడియోలను మార్ఫింగ్ చేసి బ్లాక్‌మెయిల్ చేస్తున్నారని తద్వారా వారిని అక్రమరవాణా చేస్తున్నారన్నారు. ఐకెపి, సిసిలు గ్రామసమైఖ్యల పాలకవర్గ సభ్యులు ప్రతి ఒక్క సభ్యురాలికి దీనిపై అవగాహన కల్పించాలని, గ్రామస్థాయిలో కూడా ప్రత్యేకసమావేశాలు నిర్వహించాలన్నారు. ఈమేరకు అన్నిగ్రామసంఘాల్లో, చిన్నసంఘాల్లో తీర్మానాలు చేయాలని సూచించారు. అనంతరం ఏపియం శివయ్య మాట్లాడుతూ, భౌతిక కిడ్నాప్‌లరూపంలోనే కాకుండా సైబర్‌రూపంలో కూడా మహిళలపై దాడులు జరుగుతున్నాయన్నారు. ఫేస్‌బుక్, ఇన్స్టాగ్రామ్, వాట్సాప్‌ల ద్వారా మహిళలతో మాటలు కలిపి వారిని వక్రమార్గంలోకి పయనించేలా చేస్తున్నారని వీటిపట్ల అవగాహన కల్పించి మహిళలను అప్రమత్తంచేయాలని రాష్ట్రప్రభుత్వం ఈ కార్యక్రమాన్ని ఐకెపిద్వారా చేపట్టిందన్నారు. ఎలాంటి సైబర్‌నేరాలు జరిగినా, బెదిరింపులకు పాల్పడినా, వారిపై 1930, సైబర్‌క్రైమ్ కాల్‌సెంటర్‌కు ఫోన్‌చేసి సహాయం పొందాలని వారు పేర్కొన్నారు. ఈకార్యక్రమంలో మహిళా అధ్యక్షురాలు నిర్మల, సిసిలు గణేష్, హన్మంత్‌రెడ్డి, సునీత, అంబుజ, బ్యాంకు మేనేజరు, జిషాన్, తదితరులు పాల్గొన్నారు.

లింగారెడ్డిగూడలో ఎన్ఎస్ఎస్ ప్రత్యేక శిబిరం

ర్యాలీ నిర్వహిస్తున్న ఎన్ఎస్ఎస్ విద్యార్థులు, అధ్యాపకబృందం

షాద్‌నగర్‌రూరల్, మార్చి 25, ప్రభాతవార్త: షాద్‌నగర్ ప్రభుత్వ డిగ్రీకళాశాల ఆధ్వర్యంలో ఎన్ఎస్ఎస్ యూనిట్-1 వాలంటీర్లు మంగళవారం ఫరూఖ్‌నగర్ మండలపరిధిలోని లింగారెడ్డిగూడలో ప్రత్యేకశిబిరాన్ని నిర్వహించారు. ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్ ఎన్.జానారెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన ఈకార్యక్రమం గ్రామంలోని పురవీధులవెంట ర్యాలీగావెళ్లి ప్రజలకు పరిశుభ్రత, పరిసరాలశుభ్రత, మూఢనమ్మకాలు, ప్లాస్టిక్ వాడకాన్ని నిషేధించడం తదితర అంశాలపై అవగాహన కల్పించారు. ఈసందర్భ

కళ్లకు నల్లవస్త్రం కట్టుకొని నిరసన తెలుపుతున్న ఆశా కార్యకర్తలు

ఆశా కార్యకర్తలను అరెస్టు చేయడం సరికాదు

సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి చొప్పరి రవికుమార్

సిద్దిపేట, ప్రభాతవార్త ప్రతినిధి:

న్యాయం చేయాలని ఆశా కార్యకర్తలు ఛలో హైదారాబాద్ పిలుపునిస్తే లాఠీచార్జిచేసి అరెస్టు చేయడం సరికాదని సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి చొప్పరి రవికుమార్ మంగళవారం తీవ్రంగా ఖండించారు. ఆశా కార్యకర్తలపై జరిగిన లాఠీచార్జిని ఖండిస్తూ జిల్లాకేంద్రంలోని అంబేద్కర్ సర్కిల్ వద్ద కళ్లకు నల్లగుడ్డలు కట్టుకొని నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆశాకార్యకర్తల సమస్యలను పరిష్కరించాల్సిన బాధ్యత ప్రభుత్వాలపై ఉందన్నారు. అశా కార్యకర్తలకు ప్రభుత్వంపై పోరాటం చేయడం కొత్తేమి కాదని బెదిరింపులకు భయపడరన్నారు. ఆశా కార్యకర్తల న్యాయమైన డిమాండ్లను సాధించేవరకు పోరాటాలను మరింత ఉధృతం చేస్తారని హెచ్చరించారు. కార్యక్రమంలో ఆశాకార్యకర్తల యూనియన్ జిల్లా ఉపాధ్యక్షురాలు భూలక్ష్మీ, లావణ్య, శోభ, భాగ్య, ఆశాకార్యకర్తలు పాల్గొన్నారు.

కష్టపడి పనిచేసే ప్రతి కార్యకర్తకు పార్టీ గుర్తిస్తుంది

కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్-చార్జి హరికృష్ణ

బండెల కనకయ్యకు నియామకం పత్రాన్ని అందిస్తున్న హరికృష్ణ

సిద్దిపేట అర్బన్, మార్చి 25, ప్రభాతవార్త : పార్టీలో కష్టపడి పనిచేసే ప్రతి కార్యకర్తకు తప్పకుండా గుర్తింపు లభిస్తుందని సిద్దిపేట నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి పూజల హరికృష్ణ అన్నారు. అర్బన్ మండల పరిధిలోని కాంగ్రెస్ పార్టీ బూర్గుపల్లి గ్రామ అధ్యక్షుడిగా బండెల కనకయ్యను నియమిస్తూ మంగళవారం నియామకం పత్రాన్ని అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ సర్కారు చేపడుతున్న అభివృద్ధి పనులు,సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లి పార్టీని మరింత బలోపేతం చేయాల్సిన అవసరం ఉందన్నారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో గ్రామ గ్రామాన కాంగ్రెస్ జెండా రెపరెపలాడేలా అందరం సైనికుల్లా పని చేద్దామన్నారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు కొలిమి బిక్షపతి, ముద్దం లక్ష్మీ, బోదాసు యాదగిరి, బోదాసు సందీప్, బాలయ్య, సంతోష, మందవనజ, రజని, సన తదితరులు పాల్గొన్నారు.

రెడ్డి కమ్యూనిటీ హాల్ మరమ్మతు పనులు ప్రారంభం...

సిద్దిపేట రూరల్, మార్చి 25, ప్రభాతవార్త : సిద్దిపేట రూరల్ మండల పరిధిలోని చిన్నగుండవెల్లిలో రెడ్డి కమ్యూనిటీ హాల్ మరమ్మతు పనుల నిమిత్తం ఎస్‌డిఎఫ్ నిధుల నుంచి రూ.10 లక్షలు మంజూరు కాగా మంగళవారం కాంగ్రెస్ పార్టీ సిద్దిపేట నియోజకవర్గ ఇన్‌చార్జి పూజల హరికృష్ణ పనులను ప్రారంభించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ సర్కారు అన్ని వర్గాలకు సముచిత స్థానం కల్పిస్తుందన్నారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు, రెడ్డి సంఘం నాయకులు పటేల్‌రెడ్డి, రాజిరెడ్డి, నరసింహ్మారెడ్డి, రాజిరెడ్డి దుర్గారెడ్డి, లక్ష్మారెడ్డి, మైపాల్‌రెడ్డి, జనార్ధన్‌రెడ్డి, పద్మరెడ్డి, మాధవరెడ్డి, వెంకట్‌రెడ్డి, ఎల్లారెడ్డి, రాంరెడ్డి, కరుణాకర్‌రెడ్డి, రాములు, రామచంద్రం తదితరులు పాల్గొన్నారు.

బార్ అసోసియేషన్ దుబ్బాక అధ్యక్షుడిగా సంజీవరెడ్డి

నూతన అధ్యక్షుడిని సన్మానిస్తున్న దృశ్యం

దుబ్బాక, మార్చి 25, ప్రభాతవార్త : బార్ అసోయేషన్ దుబ్బాక అధ్యక్షుడిగా మరిపెద్ది సంజీవరెడ్డిని ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు ఎన్నికల అధికారి నాగరాజురెడ్డి మంగళవారం తెలిపారు. ఉపాధ్యక్షులుగా జోగన్నగారి ప్రతాప్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శిగా చిటుకుల అశోక్, సహాయ కార్యదర్శిగా మాడుగుల సంతోష్‌కుమార్, గ్రంథాలయ కార్యదర్శిగా ముత్యాల భూపతిలను ఎన్నుకున్నట్లు వివరించారు. బార్ అసోషియేషన్ నూతన అధ్యక్షులు మరిపెద్ది సంజీవరెడ్డి మాట్లాడుతూ బార్ అసోషియేషన్ అభివృద్ధికి కృషి చేస్తానన్నారు. అనంతరం నూతన కమిటీని శాలువాలతో ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో న్యాయవాదులు బిఎస్ బాపురావు, భాస్కర్‌రెడ్డి, బైండ్ల చంద్రం, కాస్తి శ్రీనివాస్, శ్రీరాం రామకృష్ణప్రభు, కూరపాటి సంతోష్‌కుమార్, బైండ్ల ప్రవీణ్‌కుమార్, మహేష్, ఉపేందర్, బిక్షపతి, చరణ్‌తేజ పాల్గొన్నారు.

పశువుల సంత, తైబజార్ వేలంపాట

-రూ.46.46 లక్షల ఆదాయం

మున్సిపల్ కార్యాలయంలో వేలంపాట నిర్వహిస్తున్న దృశ్యం

గజ్వేల్ టౌన్, మార్చి 25 (ప్రభాతవార్త): గజ్వేల్-ప్రజ్ఞాపూర్ మున్సిపల్ కార్యాలయంలో మంగళవారం మున్సిపల్ కమిషనర్ గోల్కొండ నర్సయ్య ఆధ్వర్యంలో 2025-26 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి పశువుల సంత, తైబజార్ వేలంపాట నిర్వహించారు. ఈ సందర్భంగా మున్సిపల్ కమిషనర్ గోల్కొండ నర్సయ్య మాట్లాడుతూ 2025-26 ఆర్థిక సంవత్సరానికి గానూ నిర్వహించిన తైబజార్ వేలంపాటలో 23 మంది పాల్గొనగా అత్యధికంగా ఏ.బిక్షపతి 29 లక్షల 50వేలకు వేలంపాడి దక్కించుకున్నట్లు తెలిపారు. అలాగే పశువుల సంత వేలంపాటలో 32 మంది పాల్గొనగా అత్యధికంగా టి.రాజేశం 16 లక్షల 96వేలకు వేలం పాడి దక్కించుకున్నారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కార్యాలయ మేనేజర్, ఆర్ఐ, కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

పోటీ పరీక్షలపై అవగాహన ఉండాలి

హుస్నాబాద్ టౌన్, మార్చి 25, ప్రభాతవార్త : విద్యార్థులు పోటీ పరీక్షలపై అవగాహన ఉండాలని ప్రిన్సిపాల్ విజయగిరి బిక్షపతి అన్నారు. మంగళవారం పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీకళాశాలలో కాంపిటిటివ్ ఎగ్జామ్స్ సెల్ ఆధ్వర్యంలో విద్యార్థులకు ప్రవేశ పరీక్షలపై అవగాహన కల్పించారు. విద్యార్థులకు ఉచితంగా కోచింగ్ అందంచేందుకు ప్రభుత్వ కళాశాల అధ్యాపకులు ముందుకు వచ్చారన్నారు. విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో కాంపిటిటివ్ సెల్ ఇంచార్జీ డాక్టర్ చంద్రమౌళి, అకడమిక్ కోఆర్డినేటర్ బాల్‌రాజు, వైస్ ప్రిన్సిపాల్ కుమారస్వామి, అనిల్‌కుమార్, విజయ, సుధ, మారుతి, సబీ, ఫాతిమా, రాజ్యలక్ష్మి ఉన్నారు.

హుస్నాబాద్‌కు ఇంజనీరింగ్ కళాశాల మంజూరు

కళాశాల నిర్మాణానికి రూ 44.12 కోట్లు

హుస్నాబాద్ రూరల్, మార్చి 25, ప్రభాతవార్త

హుస్నాబాద్‌కు శాతవాహన యూనివర్సిటీ ఇంజనీరింగ్ కళాశాలను ఏర్పాటు చేస్తూ మంగళవారం రాష్ట్ర ప్రభుత్వ విద్యాశాఖ ప్రధాన కార్యదర్శి డాక్టర్ యోగిత రాణా ఉత్తర్వులు జారీ చేశారు. ఈ సందర్భంగా యూనివర్సిటీ ఇంజనీరింగ్ కళాశాల నిర్మాణానికి ప్రభుత్వం రూ.44.12 కోట్లు విడుదల చేసినట్లు ఉత్తర్వులో సూర్కొన్నారు. కళాశాలలో బిటెక్ సిఎస్ఈ, ఈఈఈ, ఏఐ, ఐటి, ఈసిఈ గ్రూపులో 2025/26వ విద్యాసంవత్సరానికి ప్రతీ గ్రూపులో 60 అడ్మిషన్లు కల్పించినట్లు వివరించారు.

కళాశాల మంజూరు పట్ల మంత్రి హర్షం...

హుస్నాబాద్‌లో శాతవాహనయూనివర్సిటీ ఇంజనీరింగ్ కళాశాల మంజూరు కావడం పట్ల రాష్ట్ర రవాణా, బిసి సంక్షేమశాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ హర్షం వ్యక్తం చేశారు. తన విజ్ఞప్తి మేరకు హుస్నాబాద్‌లో ఇంజనీరింగ్ కళాశాలతోపాటు కరీంనగర్‌లో లా కళాశాలల ఏర్పాటుకు కృషి చేసిన ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్కతోపాటు విద్యాశాఖ కార్యదర్శి యోగితా రాణా, ఉన్నత విద్యాశాఖ కమిషనర్ దేవసేనలను మంత్రి ప్రత్యేకంగా కలిసి శాలువాలతో సత్కరించారు.

మంత్రి చిత్రపటానికి పాలాభిషేకం...

హుస్నాబాద్‌లో ప్రభుత్వ ఇంజనీరింగ్ కళాశాలను ఏర్పాటు చేసేందుకు కృషి చేసిన ఎమ్మెల్యే, రవాణా,బిసి సంక్షేమశాఖ మంత్రి పొన్నం ప్రభాకర్


మంత్రి చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహిస్తున్న దృశ్యం

పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఎన్ఎస్యుఐ(నేషనల్ స్టూడెంట్స్ యూనియన్ అఫ్ ఇండియా) ఆధ్వర్యంలో మంత్రి పొన్నం ప్రభాకర్ చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించారు. అనంతరం విద్యార్థులకు సంఘం పట్టణ అధ్యక్షులు కూన విశ్వతేజ స్వీట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో వివేకానంద డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ శ్రీమూర్తి శ్రీనివాస్, యువజన కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు విద్యాసాగర్,నాయకులు రాహుల్‌తో పాటు తదితరులు పాల్గొన్నారు.

మంత్రికి సిపిఐ కృతజ్ఞతలు...

హుస్నాబాద్ టౌన్, మార్చి 25,ప్రభాతవార్త

హుస్నాబాద్‌లో ప్రభుత్వ ఇంజనీరింగ్ కళాశాల ఏర్పాటుకు కృషి చేసిన రవాణా, బిసి సంక్షేమశాఖ మంత్రి పొన్నం ప్రభాకర్‌కు సిపిఐ జిల్లా కార్యదర్శి మంద పవన్ కృతజ్ఞతలు తెలిపారు. మంగళవారం ఆయన విడుదల చేసిన ప్రకటనలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రావడం హుస్నాబాద్ శాసన సభ్యులుగా గెలిసిన పొన్నం ప్రభాకర్ పదవి రావడంవల్లే హుస్నాబాద్ అభివృద్ధి చెందుతుందన్నారు. రానున్నరోజుల్లో హుస్నాబాద్ ప్రాంతం ఎడ్యుకేషన్ హబ్‌గా ఏర్పడాలని ఆకాంక్షించారు.అభివృద్ధి పథంలో హుస్నాబాద్‌ను నడిపిస్తున్న మంత్రిఈ ప్రాంత యువతకు ఉపాధి అవకాశాలకు పెద్ద పీఠ వేసి అందరికి ఉద్యోగ అవకాశాలు దొరికేలా అవకాశం కల్పించాలని విజ్ఞప్తి చేశారు.

డాగ్ స్క్వాడ్‌తో తనిఖీలు నిర్వహిస్తున్న పోలీసులు

గంజాయి, మత్తు పదార్తాలు విక్రయిస్తే కఠిన చర్యలు: ఎస్ఐ

హుస్నాబాద్ రూరల్, మార్చి 25, ప్రభాతవార్త : యువత తాత్కాలిక ఆనందాల కోసం జీవితాలను నాశనం చేసుకోవద్దని ఎస్ఐ తోట మహేష్ అన్నారు. సోమవారం రాత్రి గంజాయి, మత్తు పదార్థాల నివారణ గురించి నార్కటిక్ డాగ్స్‌తో అనుమానస్పద ప్రాంతాలైన కిరాణాషాపులు, టీకొట్టులు, పాన్‌షాపులు, బేకరీల వద్ద తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ హుస్నాబాద్ మండల పరిధిలో ఎవరైనా గంజాయి,మత్తు పదార్థాలు కలిపిన చాక్లేట్‌లు కలిగి ఉన్నా,విక్రయించినా కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. గంజాయి, మత్తుపదార్థాలను ఎవరైనా విక్రయించినా, విక్రయించినట్లు తెలిసినా 100, 1098 నంబర్లకు సమాచారం ఇవ్వాలని సమాచారం ఇచ్చిన వారి వివరాలు గోప్యంగా ఉంచుతామన్నారు.ఈ తనిఖీలలో డాగ్‌స్వాడ్ ఇబ్బంది తదితరులు ఉన్నారు.

లీగల్ సేల్ అథారిటీ మెంబర్‌గా జూంలాల్‌నాయక్

న్యాయవాదిని సత్కరిస్తున్న దృశ్యం

హుస్నాబాద్ టౌన్, మార్చి 25, ప్రభాతవార్త : హుస్నాబాద్ కోర్టులో విధులు నిర్వహిస్తున్న న్యాయవాది,బార్ అసోసియోషన్ ప్రధాన కార్యదర్శి గుగులోతు జూంలాల్‌నాయక్‌ను నియమిస్తూ తెలంగాణ లీగల్ ఎఫైర్స్, లెజిస్లేటివ్ అఫైర్స్/జస్టిస్ ప్రధాన కార్యదర్శి ఆర్ తిరుపతి మంగళవారం రోజున ఉత్తర్వూలు జారీ చేశారు. అక్కన్నపేట మండలంలోని మోత్కులపల్లి పెద్ద తండాకు చెందిన జూంలాల్‌నాయక్ గత 15ఏండ్లుగా ఈ ప్రాంతంలో న్యాయవాద వృత్తిలో కొనసాగుతూ చేస్తున్న సేవా కార్యక్రమాలను గుర్తించి ఆయనను లీగల్ సేల్ అథారిటీ మెంబర్‌గా ఎంపిక చేసినట్లు అర్థమౌతుంది.అయితే లీగల్ సేల్ అథారిటీ మెంబర్‌గా ఎన్నికైన జూంలాల్‌నాయక్‌కు న్యాయవాదులతో పాటు రాజకీయ నాయకులు,పలువురు శాలువాలతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. శుభాకాంక్షలు తెలిపిన వారిలో రామంచ మహేందర్‌రెడ్డి, జనగామ వేణుగోపాల్‌రావు, నునావత్ మోహన్‌నాయక్, సంతోష్,లింగం, రాజేందర్, లక్ష్మణ్, తిరుపతి, రాజేందర్ తదితరులు ఉన్నారు.

బిజెపి ప్లెక్సీలను చించిన వారిపై చర్యలు తీసుకోవాలి

పోలీసు స్టేషన్‌లో ఫిర్యాదు చేస్తున్న బిజెపి నాయకులు

సిద్దిపేట అర్బన్,మార్చి 25, ప్రభాతవార్త : సిద్దిపేట మున్సిపల్ పరిధిలోని 1వ వార్డు లింగారెడ్డిపల్లిలో మెదక్ ఎంపి రఘునందన్‌రావు జన్మదినం సందర్భంగా ఏర్పాటు చేసిన బిజెపి ప్లెక్సీలను చించివేసిన వ్యక్తులను గుర్తించి చట్టపరంగా చర్యలు తీసుకోవాలని కోరుతూ మంగళవారం ఆ పార్టీ నాయకలు తాటికొండ శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ మాట్లాడుతూ బిజెపి బలోపేతాన్ని చూసి ఓర్వలేక కొంత మంది చిల్లర రాజకీయాలు చేస్తున్నారని మండిపడ్డారు. చిల్లర రాజకీయాలకు బిజెపి నాయకులు, కార్యకర్తలు భయపడారని హెచ్చరించారు. బిజెపి ప్లెక్సీలను చించివేసిన వారిని వెంటనే గుర్తించి చర్యలు తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో అకారం విజయ్, కసనగొట్టు సంతు, తాటికొండ లక్ష్మణ్, పశికంటి నరేష్, నక్కల రాజు, చెందిరెడ్డి భార్గవ్, భూమేష్,నరేష్, కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

పాదయాత్రతో బిఆర్ఎస్ నాయకులకు వణుకు

-కాంగ్రెస్ నాయకురాలు ఊడెం సారిక శ్రీనివాస్‌రెడ్డి

గజ్వేల్, మార్చి 25 (ప్రభాతవార్త):

కాంగ్రెస్ పార్టీ బలోపేతం కోసం ప్రతి ఒక్కరు కృషిచేయాలని కాంగ్రెస్‌పార్టీ సీనియర్ నాయకురాలు ఊడెం సారిక శ్రీనివాస్‌రెడ్డి పేర్కొన్నారు. మంగళవారం స్థానిక విలేకరులతో మాట్లాడుతూ సిద్దిపేట జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తూంకుంట నర్సారెడ్డి ఆధ్వర్యంలో గజ్వేల్ నియోజకవర్గంలో కాంగ్రెస్ జెండా ఎగురవేస్తామన్నారు. గత రెండు రోజుల క్రితం సిద్దిపేట కలెక్టరేట్ నుండి హైద్రాబాద్ వరకు తూంకుంట నర్సారెడ్డి, యువజన కాంగ్రెస్ రాష్ట్ర ఉపాధ్యక్షురాలు తూంకుంట ఆంక్షరెడ్డి ఆధ్వర్యంలో పాదయాత్ర చేపట్టారని, ఈ పాదయాత్రతో బిఆర్ఎస్ నాయ కులు జీర్ణించుకోలేక పోతున్నారన్నారు. గత ప్రభుత్వంలో మాజీ సిఎం కెసిఆర్ చేసిన అవినీతిని బట్టబయలు చేసేందుకే పాదయాత్ర చేయడం జరిగిందన్నారు. వందలాది మంది కార్యకర్తలతో సిఎం రేవంత్‌రెడ్డితో పాటు రాజ్‌భవన్‌కు వెళ్లి గవర్నర్‌కు ఫిర్యాదు చేయడం జరిగిందన్నారు. మాజీ సిఎం కెసిఆర్ చేసిన అవినీతిపై దర్యాప్తు చేపట్టాలని, గజ్వేల్ నియోజక వర్గంలో సమస్యలపై అసెంబ్లీలో మాట్లాడాల్సిన బాధ్యత ఆయనకు లేదా అని విమర్శించారు. రానున్న మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ జెండా ఎగురవేయడం ఖాయమన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న మున్సిపల్ కమిషనర్ అశ్రిత్‌కుమార్

రుణాలను వెంటనే రికవరీ చేయాలి

మున్సిపల్ కమిషనర్ అశ్రిత్‌కుమార్

సిద్దిపేట అర్బన్, మార్చి 25, ప్రభాతవార్త : శ్రీనిధి ద్వారా తీసుకున్న రుణాలను వెంటనే రికవరీ చేయాలని మున్సిపల్ కమిషనర్ అశ్రిత్‌కుమార్ ఆదేశించారు. పట్టణంలోని మున్సిపల్ కార్యాలయంలో మంగళవారం సిద్దిపేట పట్టణ మహిళ సమైక్య సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. రికవరీ చేయడంలో వెనకబడిన ఎస్ఎల్ఎఫ్ సభ్యులు త్వరగా రికవరీ చేయాలన్నారు. టిఎల్ఎఫ్ సమావేశాలకు ఎస్ఎల్ఎఫ్ అధ్యక్షులు, కార్యదర్శి, కోశాధికారి, ఆర్పీలు హాజరు కావాలన్నారు. మహిళ సంఘంలోని ప్రతి మహిళ చిరు వ్యాపారంతో మొదలై కోట్లు సంపాదించే మహిళ శక్తిగా ఎదగాలన్నారు. ఎస్‌హెచ్‌జి సభ్యుల కోసం సోలార్ ప్యానల్ ప్లాంట్ నెలకొల్పి విద్యుత్ ఉత్పత్తి చేయాలన్నారు. ఉపాధి పొందుటకు సోలార్ ప్యానల్ యూనిట్ ఏర్పాటుకు కృషి చేయడం జరుగుతుందని మహిళలు ముందుకు రావాలన్నారు. మహిళ సంఘాల ద్వారా వడ్డీ లేని రుణాలు మరిన్ని రావాలంటే ముందుగా తీసుకున్న రుణాలను సకాలంలో చెల్లించాలన్నారు. ప్లాస్టిక్ నివారణకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని పట్టణంలోని స్టీల్ బ్యాంకులను సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఆర్‌పిలు వార్డులలో పర్యటిస్తూ చెత్తను బహిరంగ ప్రదేశాలలో వేయకుండా అవగాహన కల్పించాలన్నారు. సమావేశంలో డిఎంసి హన్మంతరెడ్డి, ఎడిఎంసి సంతోషి, టిఎంసి సాయికృష్ణ, సీవోలు రమ్య, జ్యోతి పాల్గొన్నారు.

భూనిర్వాసితులతో ఆర్డీవో సమావేశం

రైతులతో మాట్లాడుతున్న ఆర్డీవో మహిపాల్

నర్సాపూర్, మార్చి 25, ప్రభాతవార్త : సంగారెడ్డి కెనాల్‌లో భూములు కోల్పోతున్న రైతులు భూములపై ఏమైనా అభ్యంతరాలు ఉంటే తమ దృష్టికి తీసుకురావాలని ఆర్డీవో మహిపాల్ అన్నారు. మంగళవారం నర్సాపూర్‌లోని రైతువేదికలో సంగారెడ్డి కెనాల్‌లో భూములు కోల్పోతున్న శివంపేట మండలం చిన్నగొట్టిముక్కుల గ్రామ భూనిర్వాసిత రైతులతో ఆర్డీఓ మహిపాల్ సమావేశాన్ని నిర్వహించారు. సమావేశంలో ఆర్డీవో మహిపాల్ మాట్లాడుతూ సంగారెడ్డి కెనాల్‌లో భూములు కోల్పోతున్న మీకు ఏమైనా సమస్యలు అభ్యంతరాలు ఉంటే తెలపాలని అన్నారు. ఈ కాలువలో భూములు కోల్పోతున్న భూ నిర్వాసిత రైతులకు ప్రభుత్వం సరియైన నష్టపరిహారం అందిస్తుందన్నారు. ఏమైనా అభ్యంతరాలు ఉన్నచో తెలియజేయాలని ఆయన రైతులకు పలు సూచనలు సలహాలను ఇవ్వడం జరిగింది. అదేవిధంగా పలువురు రైతుల ద్వార ప్రత్యేక ఫిర్యాదులను సేకరించడం జరిగిందని ఆర్డీవో మహిపాల్ తెలిపారు. ఈ కార్యక్రమంలో నర్సాపూర్ ఆర్డీవో కె మహిపాల్ తోపాటు శివంపేట మండల తహసీల్దార్ కమలాద్రి. ఆర్ ఐ కిషన్, చిన్న గొట్టుముక్కల రైతులు పాల్గొన్నారు.

రెడ్డిపల్లిలో పరిసరాలు పరిశుభ్రం చేసిన విద్యార్థులు

నర్సాపూర్, మార్చి 25, ప్రభాతవార్త : అందరం కలిసి ప్లాస్టిక్ రహిత సమాజాన్ని నిర్మిద్దామని నర్సాపూర్ ప్రభుత్వ డినంరగీ కళాశాల ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారి డాక్టర్ సురేష్ కుమార్ అన్నారు. జాతీయ సేవా పథకం ప్రభుత్వ డిగ్రీ కళాశాల నర్సాపూర్, ఉస్మానియా విశ్వవిద్యాలయం సౌజన్యంతో నర్సాపూర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఎన్ఎస్ఎస్ యూనిట్ వన్ ఆధ్వర్యంలో రెడ్డిపల్లి గ్రామంలో శీతాకాల ప్రత్యేక శిబిరం నిర్వహించారు. ఈ శిబిరంలోని మూడవ రోజున వాలంటీర్ రెడ్డిపల్లి గ్రామంలో స్వచ్ఛత నినాదంతో ప్లాస్టిక్ రహిత సమాజాన్ని నిర్మిద్దామని పెద్ద ఎత్తున నినాదాలు చేస్తూ వీధి వీధినా ర్యాలీలు నిర్వహించారు. గ్రామ ప్రజలకు ప్లాస్టిక్ వల్ల కలిగే దుష్ఫలితాలను, గంజాయి వల్ల కలిగే హాని, పరిసరాల పరిశుభ్రత వంటి అంశాలపై అవగాహన కల్పించారు. అదేవిధంగా ఎన్ఎస్ఎస్ విద్యార్థులు గ్రామంలో నీ పురవీధుల్లో పడేసి ఉన్న ప్లాస్టిక్ బాటిళ్ళను, పాలిథిన్ కవర్లను, ఇతర ప్లాస్టిక్ వస్తువులను సేకరించారు. ఈ సందర్భంగా గ్రామంలోని అన్ని వీధుల్లో సుమారు 85 కిలోల ప్లాస్టిక్ వ్యర్థాలను సేకరించి గ్రామపంచాయతీ సిబ్బందికి అప్పగించారు. గ్రామంలో ఎప్పటికప్పుడు పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలి ప్రజలకు సూచించారు. అనంతరం లవంగు శ్రీనివాస్ వలంటీర్లకు పర్సనాలిటీ డెవలప్‌మెంట్ పై దిశా నిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారి డాక్టర్ సురేష్ కుమార్ తో పాటు, లవంగ శ్రీనివాస్, గ్రామస్తులు, ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు తదితరులు పాల్గొన్నారు.

ప్లాస్టిక్ వ్యర్థాలను సేకరించి బస్తాలలో నింపిన వలంటీర్లు తదితరులు

పిల్లలకు ఆనందాన్ని ఇచ్చేవి ఆట బొమ్మలు : ఎంఇవో

చేర్యాల, మార్చి 25, ప్రభాతవార్త : ఆటబొమ్మలే పిల్లలకు ఆనందాన్ని, సంతోషాన్ని, ఆరోగ్యాన్ని, మానసిక ఉల్లాసాన్ని పెంపొందిస్తాయని చేర్యాల మండల ఎంఈవో రచ్చకిష్టయ్య అన్నారు.మంగళవారం మండలంలోని పోతిరెడ్డిపల్లి గ్రామంలోని అంగన్‌వాడీ కేంద్రంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఎంఈవో పాల్గొని మాట్లాడుతూ రిలయాన్స్ ఫౌండేషన్ వారు ఆట బొమ్మలను అందించడం ఎంతో అభినందనీయమన్నారు.కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు టీం గిరికార్ కిషన్,ఉపాధ్యాయులు ఆయిల్ రెడ్డి,అంగన్వాడీ టీచర్లు గర్నెపెల్లి ఉపేంద్ర,కత్తుల అండాలు,విద్యార్థుల తల్లిదండ్రుల,ఆయాలు తదితరులు పాల్గొన్నారు.

పార్లమెంట్ ముట్టడికి తరలిన యువజన కాంగ్రెస్ నేతలు

చేర్యాల, మార్చి 25,ప్రభాతవార్త : ఉద్యోగాలు ఇవ్వండి యువకుల చేతులకు సంకేళ్లు కాదు అనే నినాదంతో జాతీయ యువజన కాంగ్రెస్ ఉదయభాను చిబ్ పిలుపు మేరకు జనగామ జిల్లా డిసిసి అధ్యక్షులు కొమ్మూరి ప్రతాప్‌రెడ్డి సూచన, రాష్ట్ర యువజన కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు జక్కిడి శివచరణ్‌రెడ్డి పిలుపు మేరకు మంగళవారం యువజన కాంగ్రెస్ ఆధ్వర్యంలో ఢిల్లీకి బయలుదేరి పార్లమెంట్‌ను ముట్టడించారు.ఢిల్లీకి తరలివెళ్లిన వారిలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బందిగ రాకేష్ కృష్ణ, జనగామ జిల్లా యువజన కాంగ్రెస్ ఉపాధ్యాక్షులు చెట్కూరి కమలాకర్,యూత్ కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి అందే నానిబాబు ఉన్నారు.

చలివేంద్రం ఏర్పాటు అభినందనీయం : సిఐ

గజ్వేల్, మార్చి 25 (ప్రభాతవార్త): వేసవిలో దాహం తీర్చేందుకు చలివేంద్రం ఏర్పాటు చేయడం అభినందనీయమని సిఐ సైదా పేర్కొన్నారు. మంగళవారం గజ్వేల్ మండలం ధర్మారెడ్డిపల్లి గ్రామంలో అదే గ్రామానికి చెందిన ప్రగతి యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన చలివేంద్రాన్ని గజ్వేల్ సిఐ సైదా, జిల్లా బాలల సంక్షేమ సమితి సభ్యులు దేశబోయిని నర్సింలుతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వేసవిలో బాటసారుల దాహార్తిని తీర్చేందుకు ముందుకు రావడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో ప్రగతి యూత్ అసోసియేషన్ సభ్యులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

ఉచిత వైద్య శిబిరం ప్రారంభం

సిద్దిపేట అర్బన్, మార్చి 25, ప్రభాతవార్త : వ్యాధులను ముందుగా గుర్తించడం ద్వారా శాశ్వత చికిత్స అందించవచ్చునని మున్సిపల్ చైర్మన్ కడవెర్గు మంజుల అన్నారు. సిద్దిపేటలోని సిటిజన్ క్లబ్, నీలకంఠ దంత హాస్పిటల్, మెడికేర్ రిచ్ ఆసుపత్రుల సంయుక్త ఆధ్వర్యంలో మంగళవారం సిటిజన్ క్లబ్‌లో నిర్వహించిన ఉచిత వైద్యశిబిరాన్ని ప్రారంభించి మాట్లాడారు. వేసవి కాలం దృష్ట్యా ప్రజలు తగు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ఉచిత వైద్య శిబిరాలు పేదలకు ఎంతో మేలు చేస్తాయన్నారు. వైద్య శిబిరంలో చికిత్సలు చేసిన అనంతరం ఉచితంగా మందులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో సిటిజన్‌క్లబ్ అధ్యక్షులు ఎంఎస్ రమేష్,మున్సిపల్ కమిషనర్ అశ్రిత్‌కుమార్, కౌన్సిలర్లు నాయకం లక్ష్మణ్, సద్ది నాగరాజురెడ్డి, కెమ్మసారంనప్రవీణ్, కలకుంట్ల మల్లికార్జున్, రవీందర్‌రెడ్డి, సాయికుమార్, విరోభ, సతీష్, బిఆర్ఎస్ నాయకులు తిరుమల్‌రెడ్డి, తెల్జిరి శ్రీనివాస్ యాదవ్, సిటిజన్ క్లబ్ ప్రతినిధులు, సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

అంగన్‌వాడీ కేంద్రాలలో ఇసిసి డే

పాపన్నపేటలో మండుటెండలో రాస్తారోకో చేస్తున్న ఆశా వర్కర్లు

తహసీల్దార్ కార్యాలయం ఎదుట ఆశావర్కర్ల రాస్తారోకో

పాపన్నపేట, మార్చి 25, ప్రభాతవార్త: న్యాయమైన డిమాండ్లను వెంటనే పరిష్కరించాలని కోరుతూ ఆశావర్కర్లు మంగళవారం పాపన్నపేట తహసీల్దార్ కార్యాలయం ఎదుట మండుటెండల్లో రోడ్డెక్కి ధర్నా నిర్వహించారు. తహసీల్దార్ కార్యాలయమ ముందున్న రోడ్డుపై ఆశావర్కర్లు రాస్తారోకో చేయడంతో ఆటుగా వెళ్లే వాహనదారులు అవస్థలు పడాల్సి వచ్చింది. నెలకు రూ. 18 వేల వేతనాన్ని ఫిక్స్ చేయాలని ఆశావర్కర్లు డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ఆశావర్కర్లు సుమలత, సునీత, శోభ, దుర్గ, సుశీల, నవనీత, సక్కుఆయి, దివ్య, భాగ్యలక్ష్మి, కవిత, సబిత తదితరులు పాల్గొన్నారు.

అక్రమ అరెస్టుకు నిరసనగా రోడ్డెక్కిన ఆశ వర్కర్లు

మునిపల్లిలో రోడ్డుపై నిరసన వ్యక్తం చేస్తున్న ఆశ వర్కర్లు

మునిపల్లి, మార్చి 25, ప్రభాతవార్త: సమస్యల పరిష్కారానికి చలో హైదరాబాద్ కార్యక్రమానికి వెళుతున్న తమను అక్రమంగా అరెస్టు చేసిందుకు నిరసనగా మంగళవారం ఆశ వర్కర్లు మండల పరిషత్ కార్యాలయం ఎదుట రెడ్డెక్కి ప్లకార్డులు చేతబూని నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా సిఐటియు నాయకులు రమేష్‌గౌడ్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఆశ వర్కర్లకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని కోరుతూ సోమవారం చలో హైదరాబాద్‌కు వెళుతన్న ఆశవర్కర్లను అరెస్టు చేయడం తగునా అని ప్రశ్నించారు. రాష్ట్ర ప్రభుత్వం మొండి వైఖరిని విడనాడి ఆశ వర్కర్ల సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ఆశాల నాయకురాలు పద్మ, సునీత, పావని, మంజుల, రాణి, జరినమ్మ, లలిత,రోషమ్మ, పుణ్యమ్మ, జయసుధ, విజయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

ధర్నాతో సంబంధం లేకున్నా అరెస్ట్ ఎందుకు చేశారు ?

వీఓఏ నాయకులను ముందస్తు అరెస్టు చేసిన పోలీసులు

పాపన్నపేట, మార్చి 25, ప్రభాతవార్త: ధర్నాతో సంబంధం లేకున్నా పోలీసులు ముందస్తుగా అరెస్టు చేయడం ఏమిటని తెలంగాణ స్వతంత్ర యూనియన్ జిల్లా అధ్యక్షుడు సాయాగౌడ్, నాయకులు పరమాత్మ, కిష్టయ్య, సాయిలు, సుధాకర్, వెంకటేశం, దుర్గయ్య, నర్సింలు, విఠల్, నాగయ్యలు ప్రశ్నించారు.మంగళవారం వారు మాట్లాడుతూ తమకు ప్రభుత్వం అనుకూలంగా ఉన్నందున ధర్నాకు తమకు ఎలాంటి సంబంధం లేదని పేర్కొన్నారు.

నష్టపోయిన రైతులకు పరిహారం అందించాలి

-రైతు సంఘం జిల్లా కార్యదర్శి విష్ణువర్ధన్‌రెడ్డి

మాట్లాడుతున్న రైతు సంఘం జిల్లా కార్యదర్శి విష్ణువర్ధన్‌రెడ్డి

సదాశివపేట, మార్చి 25, ప్రభాతవార్త: ఇటీవల కురిసిన అకాల వర్షాలకు, వడగండ్ల వానలకు రైతులు సాగుచేసుకుంటున్న పంటలు నీటి పాలయ్యాయని,పంటలు నష్టపోయిన రైతులకు ప్రభుత్వం పరిహారం అందించి ఆదుకోవాలని రైతు సంఘం జిల్లా కార్యదర్శి విష్ణువర్ధన్‌రెడ్డి డిమాండ్ చేశారు. మంగళవారం పట్టణంలో ఆయన మాట్లాడుతూ జిల్లాలో మూడు రోజులపాటు కురిసిన వర్షాలతో జిల్లాలోని జహీరాబాద్, న్యాల్‌కల్, ఝరాసంగం, జోగిపేట, సదాశివపేట, కొండాపూర్ తదితర ప్రాంతాల్లో రైతులు సాగు చేసిన జొన్న, మొక్కజొన్న, మామిడి కాయులు నేలబారాయి రైతులు తీవ్రంగా నష్టాలకు లోనయ్యారని గుర్తు చేశారు. జిల్లాలో పంటలు నష్టపోయినా వ్యవసాయ, హార్టికల్చర్ అధికారులు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరించడం ఎంత వరకు సమంజసమని ప్రశ్నించారు. నష్టపోయిన రైతులకు ప్రభుత్వం ఆదుకోవాలని విష్ణువర్ధన్‌రెడ్డి డిమాండ్ చేశారు.

సిసి రోడ్ల నిర్మాణానికి శ్రీకారం

సిసిరోడ్డు పనులను ప్రారంభిస్తున్న నరసింహారెడ్డి తదితరులు

జహీరాబాద్, మార్చి 25, ప్రభాతవార్త: మండల పరిధిలోని దిడిగి, గోవిందపూర్ గ్రామాల్లో రూ. 25లక్షల ఎంజిఎన్ఆర్ఈజిఎస్ పథకం నిధులతో సిసిరోడ్ల నిర్మాణానికి కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు పి.నరసింహారెడ్డి భూమి పూజ నిర్వహించి పనుల నిర్మాణానికి శ్రీకారంచుట్టారు. దిడిగి కార్యక్రమంలో ఏఎంసి మాజీ వైస్ చైర్మన్ అక్బర్ హుస్సేన్, దిడిగి గ్రామ అధ్యక్షుడు సోమశేఖర్, ఏఎంసి డైరెక్టర్ మల్లారెడ్డి, సురేష్, సామెల్, శ్రీనివాస్, దిడిగి పంచాయతీ కార్యదర్శి రమ్య, గోవిందపూర్‌లో నాయకులు జుబేర్‌పటేల్, ఇమామ్‌పటేల్, గ్రామ అధ్యక్షుడు భూమ్‌రెడ్డి, అంజన్న, వీరన్న, గోపాల్, గౌసోద్దిన్ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా శివాలయం ఐదవ వార్షికోత్సవం

-మాధవానంద సరస్వతి ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు

కొల్చారం, మార్చి 25 ప్రభాతవార్త: మాధవానంద సరస్వతి ఆధ్వర్యంలో కొల్చారం గ్రామంలోని స్థానిక శివాలయంలో మంగళవారం ఆయల ఐదవ వార్షికోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వంద లీటర్ల ఆవు పాలతో శివలింగానికి అభిషేకం నిర్వహించారు. అనంతరం లక్ష తమలపాకుల చేత ఆంజనేయ స్వామికి అర్చన నిర్వహించారు. ఈ సందర్భంగా 1000 వడలను తయారుచేసి వివిధ విగ్రహాలకు నైవేధ్యంగా సమర్పించారు. భక్తులకు అన్నదానం పెద్ద ఎత్తున నిర్వహించారు. ఈ కార్యక్రమంలో శివాలయ ఉత్సవ కమిటీ సభ్యులతో పాటు సంఘమిత్ర యువజన సంఘం సభ్యులు, గ్రామ ప్రజలు, మహిళలు పెద్ద ఎత్తున పాల్గొని ప్రత్యేక పూజలను నిర్వహించారు. ఆలయ ప్రాంగణం ఆధ్యాత్మిక శుభను సంతరించుకుంది.

సాంకేతికతను జోడించి విద్యను బోధించాలి

జిల్లా సెక్టోరియల్ అధికారి భాస్కర్

మాట్లాడుతున్న భాస్కర్

గజ్వేల్, మార్చి25, ప్రభాతవార్త: మండల పరిధిలోని సింగాటం ప్రాథమిక పాఠశాలలో మంగళవారం ఏఎక్స్ ఎల్ ఎఫ్ఓఆర్ ఎఫ్ఎల్ఎన్‌లో భాగంగా ఆర్టిఫిషియల్ ఇంటలిజెన్స్‌ను(ఏ1) జిల్లా సెక్టోరియల్ అధికారి భాస్కర్, మండల విద్యాధికారి వై. కృష్ణ ప్రారంభించారు. ఈ సందర్భంగా సెక్టోరియల్ అధికారి భాస్కర్ మాట్లాడుతూ చదువులో సాంకేతికతను జోడించి విద్యార్థులకు విద్యాబోధన చేయాలని ప్రభుత్వం ఆలోచిస్తుందని, వచ్చే విద్యా సంవత్సరం నుంచి అన్ని ప్రాథమిక పాఠశాలల్లో వెనుకబడిన విద్యార్థులకు ఏ1 ఆధారంగా విద్యాబోధన చేయాలని నిర్ణయించిందని, దానిలో భాగంగానే సింగాటం ప్రాథమిక పాఠశాలలో ఆర్టిఫిషియల్ ఇంటలిజెన్స్‌ను ప్రారంభించడం జరిగిందన్నారు. గ్రామంలోని తల్లిదండ్రులు అందరూ మీ పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించాలని, ప్రభుత్వ పాఠశాలల్లోనే విద్యార్థులకు నాణ్యమైనవిద్య అందుతుందన్నారు. ఎంఈఓ కృష్ణ మాట్లాడుతూ జూన్ నెలలో అన్ని ప్రాథమిక పాఠశాలల్లో 5 కంప్యూటర్లను ప్రభుత్వం అందజేస్తుందన్నారు. వాటిని సద్వినియోగం చేసుకొని విద్యతో పాటు సాంకేతిక విద్యను విద్యార్థులకు నేర్పించి వారి బంగారు భవిష్యత్తుకు బాటలు వేయాలన్నారు. కార్యక్రమంలో అహ్మదీపూర్ కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయుడు సుగుణాకర్, శ్రీధర్‌రెడ్డి, సంతోష్, ఏఎంసి డైరెక్టర్ శ్రీనివాస్‌గౌడ్, కృష్ణారెడ్డి, రాజశేఖర్, కుకునూరి శేఖర్, యశోద కృష్ణ, విద్యార్థులు పాల్గొన్నారు.

రామరాజుకు దృవపత్రం అందచేస్తున్న ప్రధాన న్యాయమూర్తి సుజయ్‌పాల్

ఆటలు మానసికోల్లాసానికి దోహదం

-హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి సుజయ్‌పాల్

సదాశివపేట, మార్చి 25, ప్రభాతవార్త: ఆటలు మానసిక ఉల్లాసానికి, మెదస్సును పదును పెట్టడానికి దోహదపడతాయని హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి సుజయ్‌పాల్ అన్నారు. హైదరాబాద్‌లోని ఉస్మానియా యూనివర్సిటీలో నిర్వహించిన చెస్ నాకౌట్ పోటీల్లో సదాశివపేట పట్టణానికి చెందిన కిష్టపురం రామరాజు ప్రతిభ కనబర్చి ప్రథమ బహుమతికి ఎంపిక కాగా ప్రధాన న్యాయమూర్తి సుజయ్‌పాల్ బహుమతిని అందచేసి అభినందించారు. ఈ సందర్భంగా ప్రధాన న్యాయమూర్తి సుజయ్‌పాల్ మాట్లాడుతూ యువత మొబైల్ మత్తులో నుంచి బయటపడాలని, బంగారు భవిష్యత్తును నాశనం చేసుకోకూడదని సూచించారు. శారీరక దృఢత్వానికి క్రీడలు దోహద పడ తాయని, అందుకు క్రీడలపై యువత ఆసక్తి పెంచుకోవాలని సూచించారు. చెస్ ఏకాగ్రత్తపై పట్టు సాధించే ఆట అని న్యాయమూర్తి సుజయ్‌పాల్ గుర్తు చేశారు.

రంజాన్ కిట్లు పంపిణీ

సదాశివపేట, మార్చి 25, ప్రభాతవార్త: మండల పరిధిలోని వెల్లూరులో రంజాన్ పండగను పురస్కరించుకుని మంగళవారం సొసైటీ చైర్మన్ రత్నాకర్ రెడ్డి ముస్లింలకు రంజాన్ కిట్లను పంపిణి చేసి రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు. రంజాన్ పండగను ప్రతి ఒక్కరు ఆనందోత్సవాలతో సంతోషంగా జరుపుకోవాలన్న సదుద్దేశంతో రంజాన్‌కిట్లను పంపిణి చేయడం ఆనందంగా ఉందన్నారు. కార్యక్రమంలో ముస్లిం పెద్దలు షబ్బీర్, నైజాం,చోటు, బిఆర్ఎస్ నాయకులు సత్యం, రవి, సుందర్, పాండు, దశరథ్ తదితరులు ఉన్నారు.

ఉచిత వైద్య ఆరోగ్య శిబిరం విజయవంతం

మనోహరాబాద్, మార్చి 25 ప్రభాతవార్త: మండలంలోని ముప్పిరెడ్డిపల్లి గ్రామ పంచాయతీ భవనంలో మంగళవారం ఏర్పాటు చేసిన మల్టీ స్పెషాలిటీ ఉచిత ఆరోగ్య శిబిరానికి అపూర్వ స్పందన లభించింది. తూప్రాన్ విఎస్‌టి సీనియర్ మేనేజర్ కిషోర్ కుమార్, కంపెనీ అసిస్టెంట్ సెక్యూరిటీ ఆఫీసర్ గోపికృష్ణలు ఇండియన్ రెడ్‌క్రాస్ ప్రతినిధులతో కలిసి ఉచిత వైద్య ఆరోగ్య శిబిరాన్ని ప్రారంభించారు. ప్రతి సంవత్సరం తాము రెడ్ క్రాస్ సంస్థతో కలిసి కంపెనీ పరంగా వైద్య శిబిరాలు నిర్వహిస్తున్నామనీ వారు తెలియజేశారు. ప్రైవేటు ఆసుపత్రులకు చెందిన ప్రత్యేక వైద్య బృందం గ్రామానికి చేరుకొని ఉచిత వైద్య పరీక్షలను నిర్వహించి ఉచితంగా మందులను పంపిణీ చేశారు. వైద్య బృందంలో ఐశ్వర్యారెడ్డి, రోనిత్‌రెడ్డి, డాక్టర్ తేజస్వారి, కే.అమూల్యరెడ్డి, శ్రేయ సింగ్, రమాదేవి, షాదిన్ మహాదీన్, లిఖిత, సుమానియాతో పాటు పలువురు డాక్టర్లు ఉన్నారు. వైద్య శిబిరంలో సుమారు 300 వందల మందికి వైద్య పరీక్షలు చేయించుకున్నారు. కార్యక్రమంలో మనోహరాబాద్ ఎంపీడీవో కృష్ణమూర్తి, మెదక్ జిల్లా చైర్మన్ లయన్ డాక్టర్ ఏలేటి రాజశేఖర్ రెడ్డి, రాష్ట్ర సభ్యులు సింగం శ్రీనివాసరావు, కార్యదర్శి టి.సుభాష్ చంద్రబోస్, ఉపాధ్యక్షుడు లక్ష్మణ్ యాదవ్, కోశాధికారి డి.జి. శ్రీనివాస శర్మ, మేనేజ్‌మెంట్ కమిటీ సభ్యులు పి. దామోదర్ రావు, దేమే యాదగిరి, మద్దెల సత్యనారాయణ, మద్దెల రమేష్, వంగరి కైలాసం, సభ్యులు తోట శ్రీనివాస్ గుప్తా, వి. సతీష్ రావులతో పాటు గ్రామానికి చెందిన పలువురు నాయకులు పాల్గొన్నారు.

ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కుల పంపిణీ

పెద్దశంకరంపేట, మార్చి 25 ప్రభాతవార్త: లబ్ధిదారులకు మంజూరైన ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను నారాయణ ఖేడ్ మాజీ ఎమ్మెల్యే భూపాల్ రెడ్డి మంగళవారం పంపిణీ చేశారు. పట్టణానికి చెందిన మహమ్మద్ ఇస్మాయిల్‌కు మంజూరైన 60 వేల రూపాయల చెక్కును, మండల పరిధిలోని జూకల్ గ్రామానికి చెందిన సంగయ్యకు మంజూరైన 33 వేల రూపాయల చెక్కులను లబ్ధిదారులకు అందించారు. కార్యక్రమంలో యువ నాయకురాలు శ్రేయరెడ్డి, మాజీ ఎంపీపీ జంగం శ్రీనివాస్, నాయకులు సురేష్ గౌడ్, రమేష్, దత్తు, వెంకట్ రెడ్డి, యాదుల్, నర్సింలు, శంకర్ గౌడ్ ఉన్నారు.

మృతుడి కుటుంబానికి ఆర్థిక సహాయం

మర్కుక్, మార్చి 25 (ప్రభాతవార్త): మండల పరిధిలోని పాములపర్తి గ్రామానికి చెందిన కుమ్మరి బాల్‌నర్సు గత వారం రోజుల క్రితం అనారోగ్యంతో మరణించారు. విషయం తెలుసుకున్న బిఆర్ఎస్ మండల బిసిసెల్ అధ్యక్షుడు, ముదిరాజ్ సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు మేకల కనకయ్య ముదిరాజ్ మంగళవారం మృతుని కుటుంబాన్ని పరామర్శించి ఆర్థిక సహాయం అందజేశారు. ఆయన వెంట చెక్కల నర్సింలు, కుమ్మరి పోచయ్య, కొట్టాల మహేష్ తదితరులు వున్నారు.

నూతన పంచాంగాన్ని ఆవిష్కరిస్తున్న దృశ్యం

నూతన పంచాంగం ఆవిష్కరణ

పెద్దశంకరంపేట, మార్చి 25 ప్రభాతవార్త: విశ్వావసు నూతన సంవత్సరం పంచాంగాన్ని మంగళవారం బ్రాహ్మణ సమాజం సేవా సంస్థ ఆధ్వర్యంలో ఆవిష్కరించారు. స్థానిక శివాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో బ్రాహ్మణ సమాజం సేవా సంస్థ అధ్యక్షులు రామచంద్రచారి,మండల బ్రాహ్మణ సంఘం అధ్యక్షులు కృష్ణ శర్మ, నారాయణ ఖేడ్ నియోజకవర్గ అధ్యక్షులు కిషన్ రావు దేశ్‌పాండే, ప్రధాన కార్యదర్శి రాజేశ్వరరావు, ఉమ్మడి జిల్లా అర్చక సంఘం ఉపాధ్యక్షులు గుడి చంద్రశేఖర్‌శర్మ ఆవిష్కరించారు. ఉగాది నుంచి ప్రజలు సుఖసంతోషాలతో ఉండాలని వారు ఈ సందర్భంగా కోరారు. కార్యక్రమంలో సభ్యులు సంతోష్ శర్మ, గిరిధర్ శర్మ, నాగరాజు శర్మ, రామాచారి, ఫణిందర్, రాము, అనంతరాజు శర్మ, నరసింహా రావు తదితరులు ఉన్నారు.

ప్రభుత్వ ఉద్యోగికి పదవీ విరమణ సహజం

అసిస్టెంట్ ప్రొఫెసర్ గణపతి దంపతులను సన్మానిస్తున్న దృశ్యం

మెదక్ అర్బన్, మార్చి 25 ప్రభాతవార్త: ప్రభుత్వ ఉద్యోగికి పదవీ విరమణ సహజమని మెదక్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ హుస్సేన్ పేర్కొన్నారు. డిగ్రీ కళాశాలలో చరిత్ర విభాగ అసిస్టెంట్ ప్రొఫెసర్ గణపతి పదవీ విరమణ పొందుతున్న సందర్భంగా మంగళవారం జిల్లా కేంద్రంలోని సాయి బాలాజీ టెంపుల్ గార్డెన్స్ ప్యాలెస్‌లో సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసి పదవీ విరమణ పొందినా గణపతిని సన్మానించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. చరిత్ర అధ్యాపకునిగా పనిచేస్తూ విద్యార్థుల ప్రగతికి తోడ్పడి, విద్యార్థులకు అకాడెమిక్ పాటాలే కాకుండా జీవిత పాటాలు కూడా నేర్పించారని కొనియాడారు. విధి నిర్వహణలో చాలా గుర్తింపు తెచ్చుకుని అంకిత భవంతో పని చేశారని తెలిపారు. పదవీ విరమణ పొందుతున్న ప్రతి ఒక్కరూ పదవీ విరమణ తరువాత జీవితాన్ని ఆయురారోగ్యాలతో కుటుంబ సభ్యులతో ఆనందంగా గడపాలని ఆకాంక్షించారు.

వరి పంటను పరిశీలించిన ఏడీఏ, ఏవో

కొల్చారం, మార్చి 25 ప్రభాతవార్త: మండల పరిధిలోని వరిగుంతం గ్రామ శివారులోని వరి పంటలను మంగళవారం కౌడిపల్లి వ్యవసాయ సంచాలకులు పుణ్యవతి, మండల వ్యవసాయ అధికారి శ్వేతకుమారిలు పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మొగి పురుగు ఆశించడం వల్ల వరిలో తెల్ల కంకులు గమనించడం జరిగింది. దీని నివారణకు చిరు పొట్ట దశలో క్లోరంత్రానిప్రోల్ 60 ఎంఎల్/ఎకరానికి పిచికారి చేసుకోవాలని రైతులకు సూచించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారి, రైతులు తదితరులు ఉన్నారు.

వరి పంటను పరిశీలిస్తున్న ఏడీఏ పుణ్యవతి, ఏవో శ్వేత కుమారి

ప్రజాస్వామ్య పరిరక్షణకు యువత నడుం బిగించాలి

ప్రిన్సిపల్ డాక్టర్ హుస్సేన్



మాట్లాడుతున్న డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ హుస్సేన్

మెదక్ అర్బన్, మార్చి 25 ప్రభాతవార్త: ప్రజాస్వామ్య పరిరక్షణకు యువత నడుం బిగించాల్సిన సమయం ఆసన్నమైనదని మెదక్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ హుస్సేన్ అన్నారు. రెండు రోజులుగా మెదక్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో జరుగుతున్న వికసిత్ భారత్ యూత్ పార్లమెంట్ ముగింపు సమావేశంలో మంగళవారం ఆయన పాల్గొని మాట్లాడారు.నెహ్రూ యువ కేంద్రం మెదక్ సహకారంతో జరుగుతున్న వికసిత్ భారత్ యూత్ పార్లమెంటరీ ఎంపికలు ముగిసాయని, జిల్లాస్థాయిలో జరిగిన ఎంపికలో మెదక్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల నోడల్ కాలేజీగా వ్యవహరించగా మెదక్, కామారెడ్డి, సంగారెడ్డిజిల్లాలకు చెందిన 150 మంది విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారని, జిల్లా స్థాయిలో జరిగిన పోటీలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన 10 మందికి రాష్ట్రస్థాయి పోటీలకు పాల్గొనవచ్చని ప్రిన్సిపల్ తెలిపారు. ఈ కార్యక్రమం ఉద్దేశం స్వాతంత్ర్యం సాధించి 2047 నాటికి 100 సంవత్సరాలు అవనున్నందున ఆనాటికి మనం ఎటువంటి చర్యలు తీసుకోవాలో, ప్రణాలికలు ఈవిధంగా తీసుకుంటే మనం వికసిత్ భారత్ లక్ష్యం నెరవేరుతుందో అనే విషయంపై విద్యార్థులకు వన్ నేషన్ వన్ ఎలక్షన్ అంశము పైన ఒక్కొక్కరికి మూడు నిమిషాలలో చాలా మంది విద్యార్థులు చక్కని అభిప్రాయాలను వ్యక్తపరిచారు. ఈ కార్యక్రమానికి న్యాయ నిర్ణేతలుగా ఉస్మానియా విశ్వవిద్యాలయ రాజనీతి శాస్త్ర ప్రొఫెసర్ సిహెచ్. వెంకటేశ్వర్లు, తెలంగాణ విశ్వవిద్యాలయ డిపార్ట్‌మెంట్ ఆఫ్ సోషల్ వర్క్ అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ అంజయ్య, యూత్ ఫెడరేషన్ సంగారెడ్డి జనరల్ సెక్రటరీ శస్వంత్, మెదక్ జిల్లా డిఆర్‌డిఓ ప్రాజెక్టు డైరెక్టర్ శ్రీనివాస్‌రావు, జిల్లా యూత్ ఆఫీసర్ రంజిత్‌రెడ్డి, నెహ్రూ యువ కేంద్రం ప్రోగ్రాం ఆఫీసర్ బి.కిరణ్‌కుమార్ వ్యవహరించారు. మూడు జిల్లాల నుండి 150 మంది ఎంపిక కాగా వీరిలో 95 మంది పాల్గొనగా పది మందిని రాష్ట్ర స్థాయి పోటీకి పంపనున్నారు. ఎంపికైన పది మంది విద్యార్థులు రాష్ట్ర అసెంబ్లీలో ప్రసంగించనున్నారు. ఈ కార్యక్రమంలో ప్రోగ్రాం ఆఫీసర్‌గా వెంకటేశ్వర్లు వ్యవహరించగా, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్లు డాక్టర్ శ్రీలత, మురళి, వైస్ ప్రిన్సిపాల్ సింహారెడ్డి, ఐక్యూఏసీ కో ఆర్డినేటర్ డాక్టర్ తిరుమలరెడ్డి, అకడమిక్ కోఆర్డినేటర్ డాక్టర్ శరత్ రెడ్డి, డాక్టర్ ప్రవీణ్ కుమార్, డాక్టర్ మల్లేశం, డాక్టర్ సుధారాణి, హరిత, అరుంధతి, నిదర్శిని, హబీబ, ఇతర అధ్యాపకులు తదితరులు పాల్గొన్నారు.

నారింజ ప్రాజెక్టును పరిశీలిస్తున్న నరోత్తం

నీరు కలుషితం చేస్తున్నవారిపై చర్యలు తీసుకోవాలి

-ఎస్సీ కార్పొరేషన్ మాజీ చైర్మన్ నరోత్తం

జహీరాబాద్, మార్చి 25, ప్రభాతవార్త: మండల పరిధిలోని కొత్తూర్(బి) గ్రామ శివారులోని నారింజ ప్రాజెక్టు కలుషితం చేస్తున్నవారిపై కఠిన చర్యలు తీసుకోవాలని ఎస్సీ కార్పొరేషన్ మాజీ చైర్మన్ వై.నరోత్తం డిమాండ్ చేశారు. మంగళవారం నారింజ ప్రాజెక్టును నరోత్తం పరిశీలించి మాట్లాడుతూ ప్రాజెక్టు కట్టినప్పుడు 3వేల ఎకరాల ఆయకట్టుగా నిర్ధారించారని, ప్రభుత్వం అలసత్వం మూలంగా కాలువలు బాగాలేనందున ఆయకట్టుకు నీరందడం లేదని ప్రాజెక్టులో నీటి నిలువల వల్ల చుట్టు ప్రక్కల 12 గ్రామాలలో భూగర్భజాలలు పెరిగాయన్నారు. అల్లానా కర్మాగార వ్యర్థ జలాలు, పురపాలక డ్రైనేజీ నీరు నారింజలోకి విడుదల చేస్తుండటంతో నారింజ నీరు కలుషితం అయిందని, ప్రాజెక్టులోని నీటిని పశువులు సైతం సేవిండం లేదని ఆందోళన వ్యక్తం చేశారు. మంజీర నీరు కలుషితానికి కారకులపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ప్రాజెక్టులో పూడిక తీసి ప్రాజెక్టు లోతును పెంచి నీటి నిలువను పెంచేందుకు చర్యలు తీసుకోవాలని నరోత్తం డిమాండ్ చేశారు.

విఠల్‌రెడ్డిని పరామర్శించిన నరోత్తం

న్యాల్‌కల్, మార్చి 25, ప్రభాతవార్త: బిఆర్ఎస్ నేత విఠల్‌రెడ్డి సతీమణి అనారోగ్యానికిగురై ఆసుపత్రిలో చికిత్స పొంది ఇంట్లో విశ్రాంతి తీసుకుంటున్నట్లు తెలుసుకున్న ఎస్సీ కార్పొరేషన్ మాజీ చైర్మన్ వై.నరోత్తం మంగళవారం ఖలీల్‌పూర్‌లోని విఠల్‌రెడ్డి నివాసానికి చేరుకుని కుటుంబ సభ్యులను పరామర్శించారు. కార్యక్రమంలో మాజీ ఉప సర్పంచ్ బాల్‌రాజ్, నాయకులు రాంరెడ్డి, వీరారెడ్డి,పూర్ణచందర్, అంజయ్య, ధన్‌రాజ్, చెంగల్ జైపాల్, దిలీప్ తదితరులు పాల్గొన్నారు.

74 మందికి చెక్కులు అందచేసిన కాంగ్రెస్ నేతలు

పుల్‌కల్, మార్చి 25, ప్రభాతవార్త: మండలంలోని ఆయా గ్రామాలకు చెందిన 74 మంది లబ్దిదారులకు మంగళవారం కల్యాణలక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులను కాంగ్రెస్ మండల అధ్యక్షుడు మల్లన్నగారి దుర్గారెడ్డి పార్టీ శ్రేణులతో కలిసి పంపిణీచేశారు. 66 మందికి కళ్యాణలక్ష్మి, 8 మందికి షాదీముబారక్ చెక్కులను అందచేసినట్లు దుర్గారెడ్డి పేర్కొన్నారు. కార్యక్రమంలో తహసీల్దార్ కృష్ణ, డిసిసిబి మాజీ డైరెక్టర్ రామచంద్రారెడ్డి, నాయకులు గోవర్ధన్, లక్ష్మారెడ్డి, బోయిని శ్రీనివాస్, కమాల్‌రెడ్డి, దిగోల దుర్గయ్య, యువజన కాంగ్రెస్ అధ్యక్షులు ఉదయ్‌కుమార్, ఎన్ఎస్‌యుఐ అధ్యక్షులు ఇమ్రాన్, సీడీఆర్ యువసేన అధ్యక్షులు గాండ్ల విక్రమ్ పాల్గొన్నారు.

గ్రామాల్లో మురుగు కాల్వల పరిశుభ్రం

సిర్గాపూర్, మార్చి 25, ప్రభాతవార్త: మండలంలోని ఆయా గ్రామాల్లోని మురుగు కాల్వల్లో పేరుకు పోయిన చెత్తాచెదారాన్ని అధికారులు పారిశుద్య కార్మికులతో తొలగింపచేశారు. ఈనెల 19న పంచాయతీల్లో పడకేసిన ప్రగతి, పట్టించుకోని ప్రత్యేక అధికారులు, ఎన్నికల కోసం ఎదురుచూస్తున్న ప్రజలు శీర్షికతో ప్రచురితమైన వార్తకు మండల అధికారులు స్పందించారు. మంగళవారం ఆయా గ్రామాల్లోని వీధులను పరిశుభ్రం చేయిండంతో పాటు మురుగకాల్వలను శుభ్రం చేయించారు. వాటర్‌ట్యాంక్ వద్ద పేరుకుపోయిన చెత్తచెదారాన్ని, మొలకెత్తిన పిచ్చి మొక్కలను తొలగింపచేయడంతో తండా వాసులు ఆనందం వ్యక్తం చేశారు. నెలకొకమారైనా పరిసరాలను, మురుగు కాల్వలను పరిశుభ్రం చేయించాలని, ఫలితంగా అనారోగ్యాలకు గురికాకుండా ఆరోగ్యంగా ఉండగలుగుతామని ప్రజలు అధికారులకు సూచిస్తున్నారు.

ఆలయ వార్షికోత్సవంలో బిజెపి జిల్లా అధ్యక్షుడు

పాపన్నపేట, మార్చి 25, ప్రభాతవార్త: మండల పరిధిలోని తమ్మాయిపల్లిలో నిర్వహించిన మల్లన్నస్వామి ఆలయ వార్షికత్సోవంలో భారతీయ జనతా పార్టీ జిల్లా అధ్యక్షుడు మల్లేష్‌గౌడ్ పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయానికి చేరుకున్న బిజెపి నాయకులకు ఉత్సవ కమిటి బాధ్యులు ఘనంగా స్వాగతం పలికి శాలువాతో సత్కరించారు. కార్యక్రమంలో మాజీ అధ్యక్షులు బైండ్ల సత్యనారాయణ, ఓబిసి జిల్లా అధ్యక్షులు గడ్డం కాశీనాథ్, ప్రధాన కార్యదర్శి మెలన్‌రెడ్డి, మెదక్ పట్టణ అధ్యక్షులు నాయిని ప్రసాద్, పాపన్నపేట మండల అధ్యక్షులు బీకొండ రాములు పాల్గొన్నారు.

సంతానంపై తల్లిదండ్రులు అప్రమత్తంగా ఉండాలి : ఎస్ఐ

సిర్గాపూర్, మార్చి 25, ప్రభాతవార్త: ఇంటర్మీడియట్ పరీక్షలు ముగిసి పొగా 10వ తరగతి పరీక్షలు త్వరలో ముగుస్తాయని, పరీక్షలు రాసిన తమ సంతానంపై తల్లిండ్రులు అప్రమత్తంగా ఉండాల్సిన అవసరంఉందని ఎస్ఐ వెంకట్‌రెడ్డి సూచించారు. మంగళవారం మండల కేంద్రమైన సిర్గాపూర్‌లో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో ఎస్ఐ వెంకట్‌రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు సెల్‌ఫోన్‌కు ఎంత దూరం ఉంటే అంత అభివృద్ధి చెందుతారని పేర్కొన్నారు. ఆన్‌లైన్ బెట్టింగ్‌లు ఆడటం చట్టరీత్య నేరమని, ఆన్‌లైన్ గేమ్‌లు ఆడి తమ భవిష్యత్తును నాశనం చేసుకోకూడదని సూచించారు. ఆన్‌లైన్ గేమ్స్ ఆడి అప్పుల పాలై ఆత్మహత్యలు చేసుకుంటూ